# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

గురువారం, నవంబర్ 07, 2024 | సంపుటి - 20 | సంచిక 42 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







## వాట్సాప్‌లో మరో సౌకర్యం

### రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

న్యూఢిల్లీ : వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగు తోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ప్రముఖ మెసే జింగ్ యాప్ వాట్సప్ ఎప్పటి కప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్ కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎ-లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. 2లో

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

## భారీమెజార్టీతో రెండోసారి గెలుపు

### కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన

### నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక

### ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు



న్యూయార్క్ : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు.

మిగతా 2లో




# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

### వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

### ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం

### కెటిఆర్ ఘాటు హెచ్చరికలు

హైదరాబాద్ : ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటు న్నారని ఆయన ఆరోపిం చారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడి యాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్య మంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు.

మిగతా 2లో



## జిల్లాలో మొదలైన సర్వే

### ఇంటింటికీ స్టిక్కర్లు అతికించిన ఎన్యుమరేటర్లు

### 9వ తేదీనుంచి పూర్తి వివరాలు సేకరణ

నిజామాబాద్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రేవంత్ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఎన్యుమరేటర్లు తొలిరోజు తమకు కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్లు అతించే పని చేపట్టారు. ఇలా ఇంటికి స్టిక్కర్లు అతికించాక 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరిస్తారు. ఏయే ప్రశ్నలు అడిగేది కరపత్రం రూపంలో అందచేస్తున్నారు. సర్వే కోసం 80 వేల మంది ఇన్యుమరెటర్లు, 18 వేల మంది సూపర్ వైజర్లకు శిక్షణ పూర్తి అయ్యింది. సిబ్బంది.. ఇంటింటికి వెళ్లి స్టిక్కర్స్ అంటించి సర్వే సమాచారం ఇన్యుమారేటర్లు ఇస్తున్నారు. నవంబర్ 9 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మొదలు పెట్టనున్నారు. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబ సమాచారం సేకరణ ఉంటుంది.




# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

### సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది

### దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు

### జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరిం చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. 2లో

# సర్వేతో ఏ కార్డులూ పోవు

### ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు యధాతథం

### శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం



రంగారెడ్డి : తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారం భించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరిం చాలని శ్రీధర్‌బాబు కోరారు.ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంత మవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్ మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించ రన్నారు. ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయ మెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. 2లో

## రాజకీయ లబ్ది కోసమే కులగణన

### ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి



హైదరాబాద్ : భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనస భాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజ కీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. మిగతా 2లో

# సైబర్ నేరస్థులతో జాగ్రత్త

### ఆదమరిస్తే ఉన్నదంతా దోచేస్తారు

### సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్‌లో శ్రీధర్ బాబు

### సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయన్న సిపి ఆనంద్



**టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 హ్యాక్ 2.0ను జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు.**

హైదరాబాద్ : హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందు తోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్ని స్తూనే ఉంటారు. మిగతా 2లో

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

### నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ

### విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్



మిగతా 2లో

హైదరాబాద్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసర మని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థు లకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజ నం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# వాట్సాప్‌లో మరో సౌకర్యం

దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

# సర్వేతో ఏ కార్డులూ పోవు

ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు.సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

## రాజకీయ లబ్ది కోసమే కులగణన

42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ స్కీములపై ఆధారపడుతోందని అన్నారు.

# సైబర్ నేరస్థులతో జాగ్రత్త

మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. ఈ సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కోట్ల రూపాయలు రికవరీ చేసి బాధితులకు అందజేశాం అని చెప్పారు. ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులే నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారన్నారు. ఇటీవలే 28 మంది సైబర్ నేరగాళ్లను రాజస్థాన్‌లో అరెస్టు చేశారని గుర్తుచేశారు. వారంతా దేశ వ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు.. 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాల్లో కూర్చుని సైబర్ నేరస్థులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని. అరెస్టు చేయడానికి వెళ్లిన సమయంలో స్థానికులు దాడులకు పాల్పడుతున్నారు. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరస్థులను తెలంగాణ పోలీసులు పట్టుకువస్తున్నారు. ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమొక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు.

# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

బుధవారం ఉదయం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్‌ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్‌ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# జిల్లాలో మొదలైన సర్వే

అందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా.. మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి.రెండు పార్టులుగా పార్టు-1, పార్టు-2గా ఎనిమిది పేజీల్లో సర్వే పత్రాలను సిద్ధం చేశారు. పార్టు-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉంటాయి. సర్వేలో సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, రాజకీయ, కుల సమాచారం సేకరణ ఉంటుంది. పార్టు-2లో కుటుంబ వివరాలను సేకరిస్తారు. ఇందులో మొత్తం 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు ఉండగా, మిగిలినవి అనుబంధ ప్రశ్నలు ఉండనున్నాయి. సర్వే సందర్భంగా ఫొటోలు తీయడం - పత్రాలు తీసుకోవడం లాంటివి ఉండవు. కుటుంబం మొత్తం ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబ యజమాని వివరాలు అందిస్తే చాలు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు ఇన్యుమరేటర్లు సేకరించనున్నారు. ఏ రోజు వివరాలు అదే రోజు కంప్యూటర్‌లో నమోదు కానున్నాయి. డిసెంబర్ 8 వరకు సర్వే పూర్తి అవనుంది. డిసెంబర్ 9న ప్రభుత్వానికి రిపోర్ట్ అందజేస్తారు. కులగణన కోసం డెడికేషన్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాగా.. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కులాలవారీగా.. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి స్థితిగతులపై సమాచారాన్ని సేకరించనుంది. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, అందుకు కేంద్రం సుముఖంగా లేకపోవడంతో.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. అందులో భాగంగానే.. రాష్ట్ర పౌరులకు సంబంధించి కులాలవారీగా సమగ్ర వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి.. తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచనున్నారు.

# ఢిల్లీలో పరిస్థితి దారుణం

## రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**- లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి - నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి**

**- శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఏ ఇండ్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు.కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ , నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాల లో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటి నుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతి రోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం ,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీ మాల తహసీల్దార్ వకిల్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు

**- క్వింటాల్‌కు రూ. 7521 మద్దతు ధర - సన్న వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ. 500 బోనస్**

**- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి - నిత్యం రైతుల సేవలోనే తరిస్తూ వారి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుంది.- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**సుల్తానాబాద్, నవంబర్ 06( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మరియు పెద్దపల్లి మండలం, నిమ్మనపల్లి గ్రామంలో మహాలక్ష్మి జిన్నింగ్ మిల్ (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, జిల్లా అధికారులతో కలిసి బుధవారం రోజున ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.. సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన పత్తికి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు అలాగే జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి, సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 3 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరిస్తారని చెప్పారు. 8 నుండి 12 వరకు మ్యాచర్ తో పత్తిని తీసుకువస్తే క్వింటాలకు రూ. 7,500 లు ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చు అన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చర్యలు తీసుకున్నారని చెప్పారు. అలాగే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లిస్తామని అన్నారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అటు వడ్లు, ఇటు పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమను నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ వైస్ చైర్మన్ లు, సింగిల్ విండో ఛైర్మన్లు మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, మరియు మార్కెట్, సింగిల్ విండో డైరెక్టర్లు మరియు జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, పెద్దపల్లి



వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పృథ్వీ రాజ్, పెద్దపల్లి విండో సీఈఓ మధన్ మోహన్, మార్కెట్ సెక్రెటరీ, సీసీఐ అధికారులు, పత్తి మిల్లు యజమాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, అబ్బాయి గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించం

**- కాంగ్రెస్ నాయకుడు దేశిని కోటీ**

**జమ్మికుంట నవంబర్ 6 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట గుండ్ల చెరువులో చేప పిల్లలను కలిపే కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ గతలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని మాట్లాడుతున్న సందర్భంగా దేశిని స్వప్నకోటితో పాటు కాంగ్రెస్ లీడర్ లందరూ అడ్డుకొని మరి టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వలేదు దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు బీసీ బందు అందరికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించడం జరిగింది. ఇది ప్రభుత్వ కార్యక్రమము టీఆర్ఎస్ పార్టీ ప్రోగ్రాం కాదు అని అడ్డుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ



పథకాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజలందరికీ న్యాయం జరిగేలాగా చేస్తున్న సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు మాట్లాడుతున్నాడు ఇంకోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అధికార కార్యక్రమంలో మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ కౌన్సిలర్లు స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం,పొనగంటి రాము, కుదాడి రాజన్న,దిడ్డి రాము, రవి కంటి రాజు, గుల్లి పుల్లమ్మ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ ముదిరాజ్ సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాకేష్ ఎండి సలీం ముద్దమల్ల రవి అజయ్ లింగారావు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలను శాసించేస్థాయికి ఎదిగిన భారత్

**- సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు పాల్గొనాలి**

**- బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ దేశాల ముందు మోకరిల్లే స్థాయినుండి శాసించే స్థాయికి భారత్ చేరుకుందని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానములో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మూడవ బలమైన ఆర్థిక దేశంగా అవతరించ బోతున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అన్నివర్గాల ప్రజలతో పాటు యువత పెద్దమొత్తంలో సభ్యత్వం తీసుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే సభ్యత్వం కార్యక్రమంలో ఉత్సహంగా ప్రజలు పాల్గొని మరింత మందిని సభ్యులుగా చేర్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ఉప్పు కిరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు సతీష్ సింగ్, మహేష్, శివ, సాయి కుమార్, శంకర్, హర్షదీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలు భాగంగా జిల్లా కలెక్టర్ ఇంటికి చేరుకున్న బృందాలు**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, నవంబర్ -06: ( ది క్రైమ్ న్యూస్ ):** పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే హౌస్ స్టింగ్‌లో భాగంగా బృందాలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంటికి హౌస్ లిస్టింగ్ చేస్తూ స్టిక్కర్ ను బృందాలు అతికించాయి. నవంబర్ 6 నుంచి నవంబర్ 8 వరకు మూడు రోజులపాటు ప్రతి ఎనిమిరేటర్ తన పరిధిలోని 150 ఇండ్లను చెక్ చేసుకుని స్టిక్కర్ అతికించడం జరుగుతుందని, తరువాత ప్రతిరోజు 10 ఇండ్ల చొప్పున 15 రోజులలో సర్వే పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన సమాచారం సేకరించి చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిఎల్పిఓ సతీష్



**ముత్తారం.నవంబర్.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ పంచాయతీని బుధవారం రోజున డి ఎల్ పి ఓ సతీష్ సందర్శించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి, పనులపై గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ కు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా చెత్తా చెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని,ప్రజలు చెత్త సేకరణ బండికే చెత్తను అందించాలని,ఆరుబయట పడేయొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, తదితరులున్నారు.

# రోడ్ల మరమ్మత్తులో ఇంత నిర్లక్ష్యమా

## అధికారుల తీరుపై కోమటిరెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్‌అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్ మాత్రమే కావాలని అధికారులపై ఫైర్ అయ్యారు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటున్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్యాచ్‌వర్క్ చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్‌హోల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం రివ్యూ చేయాలని చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, స్పెషల్‌సెక్రటరీ దాసరి హరిచందనను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

# సంపాదకీయం

## గెలుపుకోసం ఉచిత విన్యాసాలు !

ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం. కాంగ్రెస్ కావచ్చు..బిజెపి కావచ్చు..తాయిలాలు ప్రకటించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయి. అధికారంలోకి రాగానే తమ స్వలాభమే తప్ప ప్రజల మేలుకోరి పనిచేయడం లేదు. కేంద్రంలో పదేళ్ల దాటినా బిజెపిలో మార్పురావడం లేదు. 2 కోట్ల ఉద్యోగాల హామీ గాలిలో, ఢిల్లీ కాలుష్యంలో కొట్టుకు పోయింది. కేవలం పన్నులు బాదడం తప్ప దానికి మరోటి తెలియడంలేదు. జార్ఖండ్,మహారాష్ట్రల్లో మాత్రం కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం నానాగడ్డి కరుస్తున్నాయి. జార్ఖండ్ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఇండియా కూటమి తన మేనిఫెస్టో విడుదల చేసింది. కూటమి పార్టీలైన జార్ఖండ్ ముక్తిమోర్చా (జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఎం ఉమ్మడిగా ఏడుగ్యారంటీలతో ఈ మేనిఫెస్టోను ప్రకటించాయి. పదిలక్షలమంది యువతకు ఉపాధి, పదిహేను లక్షల రూపాయలవరకూ ఆరోగ్యబీమా, నాలుగువందల యాభైరూపాయలకే సిలండర్, మహిళలకు నెలకు రెండున్నరవేల రూపాయలు, ప్రతివ్యక్తికీ ఏడుకేజీల ఆహారధాన్యాలు, వరి కనీసమద్దతుధరను ఎనిమిది వందల రూపాయలు పెంచడం, వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక కమిషన్, మైనారిటీల హక్కుల పరిరక్షణ ఇందులో ఉన్నాయి. ఈ హామీలన్నీ ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొనసాగించివుంటే నమ్మకం ఉండేది. కానీ బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆదివాసుల ఓట్లకోసం బీజేపీ ఎంతగా కష్టపడుతోంది. ఇటీవలి ఎన్నికల సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇది తెలియచెబుతాయి. ప్రధానంగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులు జార్ఖండ్ మూలమూలల్లోకి చొరబడ్డారని, వారికి దొంగసర్టిఫికేట్లు ఇచ్చి స్థిరపరచడం ద్వారా ఇండియా కూటమిలోని పార్టీలు అతిపెద్ద ఓటుబ్యాంకును తయారుచేసుకున్నాయని ఆరోపిస్తూ సెంటిమెంట్ ప్రయోగిస్తున్నారు. ఆ చొరబాటుదారులు గిరిజన ఆడబిడ్డలమీద అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థలకు మైనారిటీ గుర్తింపుతో ఆదివాసీ విద్యార్థులకు జెఎంఎం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బీజేపీ విమర్శలు చేస్తోంది. సంథాల్ పరగణాస్‌లో పెద్దసంఖ్యలో అక్రమ చొరబాటుదారులు స్థిరపడ్డారంటూ జార్ఖండ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు కావడం, దానిపై మీడియాలో విస్తృతంగా చర్చ జరుతూండటం ఎన్నికల్లో బిజెపి వాడుకుంటోంది.గత ఎన్నికల్లో బీజేపీ కంటే ఓ ఐదుసీట్లు ఎక్కువ తెచ్చుకున్న జెఎంఎం, కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రతీ చిన్న ఎన్నికనూ తీవ్రంగా తీసుకొనే బీజేపీ ఈ మారు జార్ఖండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బీజేపీ ఇప్పటికే విడుదల చేసిన మేనిఫెస్టోలో, తాను అధికారంలోకి రాగానే 2.87లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, నెలకు రెండువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇవ్వడంతోపాటు, మహిళలకు వివిధ పథకాలద్వారా దండిగానే ఆర్థిక సాయం ప్రకటించింది. పదేళ్ళక్రితం బీజేపీ ఆదివాసీయేతరులను, ప్రధానంగా ఓబీసీలను దగ్గరకు చేర్చుకొని జార్ఖండ్‌లో అధికారంలోకి రాగలిగింది. ఆ ఎన్నికల్లో మోదీ హవా ఉధృతంగా ఉన్నందువల్ల కూడా ఆ ఎత్తుగడ సులువుగా పనిచేసింది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఎందుకంటే బిజెపి పాలన ఎలావుందో గత పదేళ్లుగా ప్రజలు అనుభవిస్తున్నారు. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేకపోతున్న తీరును ప్రజలు చూస్తున్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హామీలు గుప్పించినా ప్రజలు ఇరుపార్టీలను నమ్మేంతగా పరిస్థితులు లేవు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. చాంతాడంత లిస్టుతో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత హామీలు అమలు చేయలేక చతికిలపడడం అలవాటు చేసుకున్నారు. ఐదేళ్ల తరవాత మళ్లీ కొత్తగా హామీలు ఇవ్వడానికి వెనకాడడంలేదు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను బయటపెడుతున్నారు. దున్నపోతు మీద వాన పడినట్టు పట్టించుకోనట్టు నటించడం కూడా అలవాటు చేసుకున్నారు. మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించడం మాత్రంమానడంలేదు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని ఝార్ఖండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ హామీలకన్నా, అధికారమే మిన్న అన్న ధోరణిలో సాగుతోంది. గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హా మీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు ఓట్లేస్తారులే అన్న ధీమాలో కాంగ్రెస్, బీజేపీలు ఉన్నట్లుగా కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి ఒక్కటే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపులేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరిగా నెరవేర్చాలనే బాధ్యత లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా వీరి కార్యాచరణ ఉంది. అందుకే ప్రజలు ఎప్పటికప్పుడు చైతన్యం కావాలి. మిగతా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలాగే ఉచిత హామీలను తిరస్కరించాలి. అప్పుడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తారని గుర్తించాలి.

# 10 ప్రధాన ఎజెండాలే లక్ష్యంగా కేబినెట్ భేటీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అంశాలు ప్రధాన ఎజెండాగా కేబినెట్ సమావేశం జరిగింది. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో కొనసాగుతున్న, పూర్తి అయిన పనులకు సంబంధించి 2014-15 నుంచి 2018-19 సంవత్సరాలకు బిల్లులు చెల్లింపులకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. ఏపీ లాండ్ గ్రాబింగ్ ప్రొబిషన్ ముసాయిదా బిల్ 2024 ను ఏపీ లాండ్ గ్రాబింగ్ ఆక్ట్ 1982 స్థానంలో తీసుకురావడానికి మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆక్ట్ 1984 ను సవరణ చేసి రిటైర్మెంట్ వయసును జ్యుడీషియల్ ఆఫీసర్‌లకు 60 నుండి 61 కి మార్పు చేస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంది. ఇది 1.11.24 నుంచి అమలులోకి వచ్చింది. అలాగే ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లుకు 2024 కు కేబినెట్‌లో ఆమోదం లభించింది. ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారం లిక్కర్ ఆర్డినెన్స్ 2024లకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్‌గా నాలుగు మండలాలు ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడం ద్వారా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పేదరిక నిర్మూలనకు తీసుకునే చర్యలకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడ)ని పిఠాపురం హెడ్ క్వార్టర్‌గా ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, పల్నాడు జిల్లాలోని 92 గ్రామాలు, ఆరు మండలాలు, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాలు 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి 8352.69 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లను నేరుగా కళాశాల బ్యాంక్ అకౌంట్లోకి పంపేలా మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధానం వల్ల కోర్సు ముగిసిన వెంటనే విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు జారీ అవుతాయని మంత్రిమండలి భావిస్తోంది. 2024 జూన్ 24 నుంచి 2024 అక్టోబర్ 23 వరకు కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

# ఆందోళనకరంగా అత్యాచారాలు, అఘాయిత్యాలు

**కఠిన శిక్షలతోనే దుండుగులకు చెక్**

**ప్రజలు అప్రమత్తం కావడమే పరిష్కారం**

అమరావతి : రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకటి తరవాత మరొకటి అన్నట్లుగా అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయి. మృగాళ్లు భయం లేకుండా విచ్చలవిడిగా తెగబడుతున్నారు. బహిరంగంగా ఉరితీసే వరకు ఇవి ఆగవన్న రీతిలో సాగుతున్నాయి. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఒక్కో ఘటన చూస్తుంటే మనం నాగరిక సమాజంలోనే ఉన్నామా అన్న భయం కలుగుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా దారికి రావడంలేదు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి కఠనంగా శిక్షలు పడేలా చేస్తామని హోంమంత్రి అనిత హెచ్చరిస్తున్నారు. అలాగే డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు కలచివేస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని గుర్తించారు. ఇవి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని జనసేనాని ప్రకటించినా , తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోయారని అనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం వహించడం ఎవరికీ మంచిది కాదు. స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలు కూడా చైతన్యం కావాలి. తమపక్కనేం జరుగుతుందో గమనించాలి. అత్యాచార ఘటనలు జరక్కుండా ఓ కన్నేయాలి. దుండగులను దునుమాడాలి. ప్రజలు మేల్కొంటే ఎంతటి రాక్షసులైనా తుదముట్టించవచ్చు.

# టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు

అమరావతి : టీటీడీ పాలక మండలి 54వ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు. అనంతరం వారంతా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో టీటీడే అధికారులు స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు.


# అయ్యప్ప మాలధారులకు పండగ

**కఠిన నియమాలతో పూజలు**

తిరుపతి : కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులకు నిజమైన పండగ. ఎక్కడచూసిన మాలధారులు కనిపిస్తుంటారు. శబరిమల అయ్యప్పస్వామిని లక్షలాది మంది తమ ఇష్టమైన దైవంగా కొలుస్తారు. ఎంతో మంది దేవుళ్లు ఉన్నా..అయ్యప్పస్వామికి ఓ ప్రత్యేకత ఉంది. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేయడం, 41 రోజుల పాటు దీక్ష చేపడ్డటం, ఉత్సవాలు నిర్వహించడం అన్నీ ప్రత్యేకమే. శబరిమల ఆలయం కేరళ రాష్ట్రంలోని పట్టనంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య ఉంది. సముద్రమట్టానికి సుమారు 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు, 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంది. శబరిమలకు చేరేందుకు పంబానది నుంచి కాలినడక మార్గం తప్ప ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. తిరుమల కొండలు ఎంత ప్రత్యేకమైనవో, ఇక్కడ అయ్యప్ప కొండలు కూడా అంతే ప్రత్యేకమైనవి. శబరిమలలో ఉండే 18 మెట్లు 1984 వరకు రాతి మెట్లపైనే భక్తులు వెళ్లి అయ్యప్పస్వామిని దర్శించుకునేవారు. అప్పట్లో భక్తులు అయ్యప్ప దీక్ష ఎన్నిసార్లు తీసుకుంటే అన్నిమెట్లకు కొబ్బరికాయలు కొంటే ఆచారం ఉండేది. ఈ ఆచారం వల్ల మెట్లపై ఉండే రాళ్లు చెడి పోవడంతో 1985 సంవత్సరం నుంచి పంచలోహంతో కప్పి మెట్లను తయారు చేయించారు. బంగారం, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి వాటిని ఈ 18 మెట్లకు అమర్చారు. ఎంతో పరమ పవిత్రంగా భావించే ఈ మెట్లపై ఇతరులెవ్వరిని అనుమతించరు. ఈ మెట్లు ఎక్కాలంటే 41 రోజుల పాటు దీక్ష చేపట్టి, నియమ నిష్టలు, కఠిన నిబంధనలు పాటించి ఎక్కాల్సిందే.అయితే ఈ 18 మెట్లకు ప్రత్యేకత ఉంది. మొదట ఐదు మెట్లు పంచేంద్రియాలకు సంకేతం. ఆ తర్వాత 8 మెట్లు అష్టరాగాలకు సంకేతం. అనంతరం 3 మెట్లు సత్వం, తామసం, రాజషానికి సంకేతం. ఈ త్రిగుణాలు బద్ధకాన్ని విడిచిపెట్టాలని సూచిస్తాయి. చివరి రెండు మెట్లు విద్య, అవిద్యకు సంకేతం. విద్య అంటే జ్ఞానం పొందడానికి, అవిద్య అంటే అహంకారాన్ని వదిలిపెట్టడానికి సంకేతం. శబరిమలను దర్శించుకుంటే దోషాలు, కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. దీక్షను చేపట్టిన భక్తులు ఈ మెట్లను ఎక్కిన తర్వాత మొదటగా కనిపించేది ధ్వజస్తంభం. 200 ఏళ్ల క్రితం అయ్యప్పస్వామి గర్భాలయంపైన, ఆలయం చుట్టూ బంగారు రేకులతో కప్పించారు. ఆ బంగారు రేకులపై అయ్యప్పస్వామి జన్మ రహస్యాన్ని చెక్కారు. పిల్లలు లేని పందలరాజుకు బాలుని రూపంలో అడుగులు అగుపించడం, అయ్యప్పస్వామి తన కుమారునిగా పెంచుకోవడం, అయ్యప్పస్వామి తన తల్లి ఆరోగ్యాన్ని బాగు చేయించుకోవడం కోసం, పులి పాల కోసం వేటకు వెళ్లడం, యోగముద్రలో చివరి సారి ఇక్కడ అయ్యప్ప కొలువుదీరడం లాంటి చరిత్రనంత బంగారు రేకులపై లిఖించారు.

# పాపాన్ని కడిగేసే పుణ్యాఫలం

‘బాలురు (అజ్ఞానులు) బాహ్యములైన సుఖాల వెంట పరుగెత్తుతూ విశాలమైన మృత్యు పాశానికి తగులుకుంటున్నారు..’ అని పై శ్లోకానికి భావం. బుద్ధికి తోచిందల్లా సుఖమే అనుకొని నడుచుకుంటే పాపాలు గుట్టలుగా పెరిగిపోయి చిట్టచివరికి ఘోర నరక బాధల పాలవుతారు. కిల్బిషం హి క్షయం నీత్వా రుచిరం చైవ చింతయేత్ ‘పాపాన్ని నశింపజేసికొని ఉత్తమమైన ఆత్మను గురించి చింతన చేయాల’ని శ్లోక భావం. పాపాలను నశింపజేసుకుంటే తప్ప ఆత్మ చింతన కుదరదు. కొందరు అదృష్టవంతులకు తపోనిష్ఠులు తమ పుణ్యఫలాన్ని ధారపోస్తారు. అలా వారి ఆత్మోన్నతి సుగమం అవుతుంది. కర్కశ (నిష్ఠుర) అనే యువతి భర్తను తిడుతూ కొడుతూ అవమానించేది. అత్తమామలను లెక్కించేది కాదు. అక్రమ సంబంధాలకూ తెగబడింది. ఒక విటుడు ‘నీ మగడు లేకపోతే మనమెంతో సుఖించవచ్చు’ అంటాడు. దాంతో ఆమె తన భర్తను బండ రాతితో మోది చంపి, పాడుబడ్డ బావిలో పడవేస్తుంది. కోడలు హింస భరించలేక అత్తమామలూ ఎక్కడికో వెళ్లిపోతారు. కర్కశ మరింత బరితెగిస్తుంది. విటులను ఆకర్షించి వారి నుంచి విరివిగా డబ్బులు దండుకునేది. ఏండ్లు గడిచాయి. కర్కశ వయసు పైబడింది. అనేక వ్యాధులతో తిండి కూడా కరువై దిక్కులేనిదై చనిపోయింది.



ఆధ్యాత్మికం

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి నవంబర్ 6, (ది క్రైమ్ న్యూస్):** సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి మున్సిపల్ కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారు ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి, ఇంకా ఎంత మందికి అందాల్సి ఉంది అన్న తదితర విషయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అట్టి సర్వే ఈ రోజు నుండి ప్రారంభం అవ్వడం జరుగుతుందని, ఇట్టి సర్వేలో ఒక కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించడం జరుగుతుందనీ, దాని వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందనీ తెలిపారు. అధికారులు కూడా ప్రజలనుండి కచ్చితమైన వివరాలను సేకరించాలని, ప్రజలు కూడా అధికారులకు సహకరించి వివరాలు వారికి ఇవ్వాల్సి ఉంటుందనీ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సతెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, మహిళా కౌన్సిలర్ లు వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ సంగన బట్ల సంతోషి, గరిగె అరుణ, మమత, చిత్తనోజి స్వప్న, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబురాలు

## -2024 గోడపత్రిక ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబు రాలు–2024 గోడ పత్రికను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంపొందించడానికి, మూఢనమ్మకాలను పారదో లడానికి ప్రతి ఏటా జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో 8,9, 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, చెక్కిముఖి కన్వీనర్ గద్దె శ్రీనివాస్ తెలిపారు.ఇందులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల సమావేశంలో కలెక్టర్ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. జానవిజ్ఞావేదిక రాష్ట్ర భాద్యులు ఏ. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి 7న, మండల స్థాయి 21న, రాష్ట్ర స్థాయి 28 నుండి నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డి మాధవి, ఏ ఎం ఓ మహమ్మద్ షేక్, వివిధ మండలాలవిద్యాధికారులు, జిల్లాలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చెకుముకి జిల్లా కన్వీనర్ కాంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

## - అదనపు కలెక్టర్ డి.వేణు





**పెద్దపల్లి నవంబర్ 06: ( ది క్రైమ్ న్యూస్ ):** జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి, భూపతి పూర్ , ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే వరి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలి

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని టు టౌన్ ఇన్స్పెక్టర్ నక్క ప్రసాద్ రావు, ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఉన్నారు.

# యువత మారక ద్రవ్యాలకు అలవాటు కాకూడదు

## - అలాంటి వారితో యువత దూరంగా ఉండాలి
## - డ్రగ్స్ వల్ల భవిష్యత్ పాడవుతుంది: యూత్ ఆఫీసర్



**ధర్మారం, నవంబర్. 6 (ది క్రైమ్ న్యూస్ ):** ధర్మారం మండల కేంద్రంలోని సాధన జూనియర్ కళాశాలలో మై భారత్ – నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యల వ్యసనం మరియు మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన మరియు విద్యా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటు వంటి డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కరీంనగర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు వాడటం అనేది నేరం ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్య అందులో మన దేశం కూడా ఉందని ఇది చాలా ప్రమాదకరమైన అంశమని అన్నారు యువత దీనికి అట్రాక్టివ్ అవుతున్నారని తద్వారా తమ యొక్క భవిష్యత్తు పాడవుతుందని, నేటి యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు, డ్రగ్స్ నియోగంలో యువత శాతం ఎక్కువగా ఉంటుందని అలాంటి వారితో దూరంగా ఉండాలని, డ్రగ్స్ తీసుకునేటువంటి వారి యొక్క మానసిక స్థితి సరిగ్గా ఉండదని అలాంటప్పుడు వివిధ నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిస్టిక్ ఎక్ససైజ్ ఎస్పై పావని, సాధన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొమరవెల్లి, మరియు చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్, మరియు హెల్త్ డిపార్ట్మెంట్ నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి, జయ, నిర్వాహకులు రేషవేణి మహేష్, మరియు యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు రేషవేణి రాకేష్, చందనవేణి మహేష్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ఏఎస్ఐ స్వామి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి ఏఎస్ఐ గా ఈదునూరి స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. 1989లో కానిస్టేబుల్‌గా చేరి మల్లాపూర్ కాటారం కథలాపూర్ బసంత్ నగర్ కమాన్ పూర్ లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. అనంతరం 2014 లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం పెద్ద పెల్లి ట్రాఫిక్ ఘట్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సమయంలో ఆయనకు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. అనంతరం ఆయనను రామగిరి పోలీస్ స్టేషన్కు ఏఎస్ఐగా బదిలీ చేశారు. దీంతో ఆయన బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

## - 10వ తరగతి పరీక్షలో ఎక్కువ 10 జి.పి.ఏ లు సాధించేలా కార్యాచరణ - ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాబోయే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అధిక సంఖ్యలో 10 జీపిఏ వచ్చేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు ఎల్.ఐ.పి అమలు, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు అమలు చేస్తున్న ఎల్.ఐ.పి కార్యక్రమం పకడ్బందీగా జరగాలని, విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ వారికి పాఠ్యాంశాలు సరిగ్గా అర్థమయ్యే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు.పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే సరిపోదని, రాబోయే పరీక్షలలో ఎక్కువ మంది విద్యార్థులకు 10/10 జిపిఏ వచ్చే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోళ్లు జరుపుతున్న తీరును పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ....ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండకూడదని, తాలు, తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, దాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉండేందుకు రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని, రేపు కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

# ఫోటోగ్రాఫర్లు కుటుంబ భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

## - తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్

## - చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి 1,60,000/-చెక్కు అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని ఫోటో,వీడియోగ్రాఫర్స్ అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఓ పంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా మొదటి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన కన్నం వెంకటకృష్ణ ఆకస్మిక మరణం చేందటంతో కుటుంబ భరోసా పథకం ద్వారా వారి కుటుంబం సభ్యులకు 1,60,000/- (ఒక లక్ష అరవై వేల రూపాయల) చెక్కును అందించారు. ప్రమాదవశాత్తు గాయపడిన ఫోటోగ్రాఫర్ వైద్య రాజేందర్ కు 10,000 రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకం నుండి నూతనంగా 100/-పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఫోటోగ్రాఫర్ ల భార్యలకు కుటుంబ భరోసా పథకాన్ని వర్తింపచేసున్నట్లు తెలిపారు. మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటో, వీడియోగ్రాఫర్స్ కొత్త టెక్నాలజీని అందిపుచ్చు కోవాలన్నారు. ఫోటోగ్రఫీ బిజినెస్‌ను అభివృద్ధి చేసుకోవడానికి మేలుకువలను వివరించారు. జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. కాలపరిమితి ముగిసిన పట్టణ, మండల అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని అన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కొరకు సంఘ అభివృద్ధి కొరకు పలు తీర్మాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా శాశ్వత సభ్యత్వాలలో మహిళా ఫోటోగ్రాఫర్లకు, వికలాంగ ఫోటోగ్రాఫర్లకు 50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యలను ఘనంగా సన్మానించారు. నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్, న్యాయ సలహాదారులు కుడిక్యాల శ్రీధర్, జిల్లా గౌరవ సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, కుర్మ రమేష్ బాబు, తూర్పాటి సత్యనారాయణ, మోదుంపల్లి రామస్వామి, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం...

## - కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ నర్సింహా రెడ్డి

**కరీంనగర్ టౌన్, నవంబర్6(ది క్రైమ్ న్యూస్):** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్‌లోని బృందావన్ గార్డెన్ నందు సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగహన కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఏసీపీ నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు దాదాపు 100 మంది వరకు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లడుతూ ఇటీవల కాలంలో రోజు రోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు జరిగే తీరుపట్ల అవగాహనా కలిగివుండాలని అన్నారు. చాలా వరకు ప్రజలు అవగాహనారాహిత్యం వల్లే అపరిచితుల ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించి వారి ఖాతాల్లో గల డబ్బును కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ నందు జరిగే మోసాలు, వాయిస్ క్లోనింగ్ ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏమార్చి ఖాతాల్లో గల డబ్బును దొంగిలించే విధానాలపై అవగాహనా కల్పించామన్నారు. వీటిని అడ్డుకోవాలంటే సైబర్ నేరగాళ్లు నిత్యం మారుస్తున్న పంథాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎం ఎల్ ఏ మోహన్ రెడ్డి, రిటైర్డ్ మాజీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నుండి మోహన్ రెడ్డి, కేశవ రెడ్డి, రిటైర్డ్ డిఫెన్స్ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# కన్నవారి పేరున సేవ చేయాలనే ఆలోచన రావాలి

## - తల్లిదండ్రులను ప్రేమించడం అలవాటు చేసుకోవాలి - చిగురు విద్యాసాగర్‌రావు ఆలోచన స్ఫూర్తిదాయకం - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**ముత్తారం, (ది క్రైమ్ న్యూస్):** కన్నవారి పేరున పేదవారికి సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో స్వర్గీయ చిగురు మధుసుధన్‌రావు 15వ వర్ధంతి సందర్బంగా ఆయన కుమారుడు చిగురు విద్యాసాగర్‌రావు గ్రామస్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్, పశువుల దాహర్తీ తీర్చేలా నిర్మించిన ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక మంది తమ తల్లిదండ్రుల పేరిట సామాజిక,స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే కొంతమంది తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలివేస్తున్న సంఘటనలు అక్కడక్కడా జరుగుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులను ప్రేమించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అడవిశ్రీరాంపూర్ వాసులకు తాగునీటి సమస్య తీర్చడంతో పాటు అనేక విధాలుగా ఉపయోగపడే విధంగా తన తండ్రి స్మారకంగా విద్యాసాగర్‌రావు వాటర్ ట్యాంకు నిర్మించడం చాలా గొప్పవిషయమని, ఆయన ఆలోచన స్ఫూర్తిదాయమకమన్నారు. ప్రతి ఒక్కరు కన్నవారి పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పలపాలు చేసింది..

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి

**ఇల్లందకుంట నవంబర్ 6 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి మాట్లాడుతూ బీఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ పథకాల అమలుకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారు అని, బిఆర్ఎస్ పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అనాడు రైతులకు రుణమాఫీ చేయలేనివారు ఈరోజు రైతుల గురించి ముసలి కన్నీరు కార్చుడం సిగ్గుచేటు, బడుగు బలగైన వర్గాలతో పాటు సబండవర్ణాలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారంటీలు కచ్చితంగా ప్రతి ఇంటికి చేరుతాయి కాబట్టి బీఆర్ఎస్ పార్టీ ఉనికి లేకుండా పోతుందని భయంతో కావాలనే ప్రభుత్వం వడ్లు కొనడం లేదని రైతులను ఉసిగొల్పే ప్రయత్నం చేస్తున్నారు పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజులలో మిమ్మల్ని రైతులు మిమ్మల్ని తన్ని తరిమి రోజు వస్తుంది ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసేపథకం సమగ్ర కులగణన తో 6 గ్యారంటీలు ప్రతి అర్హునికి అందించేలా మా కాంగ్రెస్ నాయకులం అందరం కంకణబద్ధులమై చేరవేసేందుకు ముందుంటామని తెలియజేస్తూ మరొకసారి మా సీఎం రేవంత్ రెడ్డి పైన పొన్నం ప్రభాకర్ పైన కాంగ్రెస్ నాయకుల పై హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు వ్యవహరించే తీరు మార్చుకోకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా టిఆర్ఎస్, బిజెపి నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల రామకృష్ణ, పెద్ది కుమార్ ఉప్పులా, యిలారెడ్డి, ఉడత రత్నాకర్ ,బొమ్మ శ్రీనివాస్, బండి మల్లయ్య, రాజబాబు, లింగయ్య రమేష్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# దళిత ఎస్ఐ బలవణ్మరణానికి కారకులను శిక్షించాలి

## - మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

## - న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రతినిధులు గురిమిల్ల రాజు, డా. జిలుక శ్రీనివాస్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేటలో పని చేసిన దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రతినిధులు గురిమిల్ల రాజు, డా. జిలుక శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనును పైఅధికారి కులం పేరుతో వేధించాడని ఆరోపించారు. అధికారి వేధింపులు పడలేక శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశానని ఇచ్చిన మరణ వాంగ్మూలం ప్రకారం సదరు అధికారిని ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. నిందితులకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, మృతుడి భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పోరిక ఉదయ్ సింగ్, చక్రవర్తి, ఆరేపల్లి క్రాంతి కిరణ్, మొగిలి, ఎర్ర మోహన్ కృష్ణ, బాధిత కుటుంబ సభ్యురాలు శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ మంత్రి ,, పొంగులేటి పై కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



**అశ్వాపురం, ( ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో ప్రజాపాలనందిస్తూ ప్రజాభిమానం పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి భీక్షమయ్య అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ నాయకులతో కలిసి ఆయన సమావేశం లో మాట్లాడారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకొని దాచుకొని అప్పుల పాలు చేసిన కేసీఆర్, కేటీఆర్ లు రాష్ట్రం లో నిరుపేదలకు ఉచిత విద్యుత్తు , రైతు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేసి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు కార్యచరణ చేస్తూ ప్రజాభిమానం పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలు ఓర్వలేనివన్నారు. బీ ఆర్ ఎస్ నేతల అవినీతిని సహించలేక ప్రజలు బుద్ధి చెప్పి ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకొచ్చారన్నారు. అవినీతి పై కే టీ ఆర్ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించి నట్లుందన్నారు. ఎవరు జైలుకు వెళ్తారో త్వరలోనే తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# ఎయిడ్స్ నివారణ, నియంత్రణ అవగాహన సదస్సు





**మణుగూరు,అశ్వాపురం, ది క్రైమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ వారి పర్యవేక్షణలో ది గాడ్ మదర్ థెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో బుధవారం అశ్వాపురం బస్టాండ్ సెంటర్లో సిహెచ్ ప్రేమ కుమారి ఆధ్వర్యంలో పల్లెసుద్దల కళాబృందము వారు హెచ్ఐవి, ఎయిడ్స్ పై కళా ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఐవి ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వస్తే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఆర్ జె సెంటర్లో మందులు ఉచితంగా తీసుకొని జీవితం కాలం పెంపొందించుకోవాలని, తల్లి నుండి బిడ్డకు రాకుండా పరీక్షలు చేయించుకోవాలని హెచ్ఐవి వచ్చిన వారి పట్ల వివక్షత చూపకుండా ఆదరించాలని ప్రజలకు మంచి ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ది గాడ్ మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ ఓ ఆర్ డబ్ల్యు కాపుల సుజాత, జయలక్ష్మి, ఉష, స్వర్ణ అనిత శిరీష, సుధా, కుమారి కళాకారులు పల్లెసుద్ధల శ్రీను, నరాటి చంద్రమోహన్, నరాటి సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో

## ఎరువై ఏడు మందికి మంచిర్యాల జిల్లా మతా శిశు కేంద్రం ఆసుపత్రిలో నందు శుభ్రపరిచే పనులు శిక్ష

**గోదావరిఖని క్రైమ్ ( ది క్రైమ్ న్యూస్):** ఇటివలా మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీ ల్లో మధ్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడ్డ ఇరువై ఏడు మందిని ఈ రోజు కోర్ట్‌లో హాజరుపర్చుగా గౌరవ ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి గారు ఇరువై ఏడు మందికి వారం రోజులు మంచిర్యాల జిల్లా మతా శిశు కేంద్రం ఆసుపత్రిలో నందు శుభ్రపరిచే పనులు (ఉదయం10 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు చేయవలసిందిగా పనిష్మెంట్‌లొ బాగంగా కమ్యూనిటీ సర్వీస్ శిక్ష విధించారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాల్సిందిగా పాటించాల్సిందిగా ట్రాఫిక్ సిఐ మంచిరాల్ బి సత్యనారాయణ తెలిపారు.

# వృద్ధులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్ల ఫోన్ కాల్స్

**- ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న వారు విశ్రాంత ఉద్యోగులే ఎక్కువ**

**- సీనియర్ సిటిజన్ లను అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం**




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సీనియర్ సిటిజన్స్ వయసులో ఉన్నప్పుడు క్షణం తిరికలేకుండా గడిపిన ఉద్యోగులు వ్యాపారులు వీరిలో అత్యధికులు ఒంటరిగా ఉంటున్నారు మాట కలిపేవారి కోసం ఆశగా ఎదురు చూస్తూ కాలక్షేపానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తుంటారు ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్ళు అవకాశంగా చేసుకొని ఫోన్లు చేస్తూ ప్రేమగా పలకరిస్తూ తరువాత సైబర్ నేరాలకు పాల్పడుతూ భయపెడుతున్నారు కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారు దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమం లో భాగంగా శ్రీ గౌరవ డిజి షికా గోయల్ అదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈరోజు ఏన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ముఖ్య అతిథులు హాజరై సీనియర్ సిటిజన్ లను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహనా ఉండదని సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ. ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్దమొత్తంలో డబ్బుండే అవకాశముంది ఉన్నతాధికారులైతే పించను కూడా భారీగానే ఉంటుంది పైగా వీరి పిల్లలు చాలావరకు విదేశాల్లో ఉంటారు ఇంకొందరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతుంటారు బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని సీనియర్ సిటిజన్‌లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తక్కువ జ్ఞానం ఉంటుంది కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు అన్నారు స్టాక్ మార్కెట్, హెూంలోన్స్ ఇన్సూరెన్స్ వర్క్ ఫ్రమ్ హెూమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలు ఊహించనంత డబ్బు వస్తుంది అని అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తూనారు అన్నారు ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి తెలియని సంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబరుకి ఫోన్ చేయాలి అని సూచించారు సీనియర్ సిటిజన్ల కోసం కొన్ని ముఖ్యమైన భద్రత మరియు భద్రతా సూచనలు క్రెడిట్ డెబిట్ కార్డ్ నంబర్‌లు పాస్‌వర్డ్‌లు ఓ టీ పి మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులను మాయ చెప్తారు ఎవ్వరికి చెప్పకూడదు ఉచిత బహుమతులు బహుమతులు తక్కువ ధరకు మందులు కార్డ్‌ను అందిస్తామనే నెపంతో మాయమాటలు చెప్పి కష్టపడి సంపాదించిన డబ్బును దొంగిలిస్తారు జాగ్రత్త గా ఉండాలి సీనియర్ సిటిజన్‌లు బీమా పథకాలను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తారు సైబర్ నేరగాళ్ళు బాధితుడిని పాలసీలను చేయమని చేయమని ఒప్పించి చివరకు బాధితుడిని మోసం చేస్తారు. సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్‌ను అందజేస్తాడు. ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారు. సైబర్ నేరగాళ్ళు వృద్ధులను స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారు బ్యాంకులు సంస్థలు ఆధార్ పే టీ ఎం మొదలైన వాటి నుండి కాల్ చేస్తున్నాం అని ఓ టీ పి లు పాస్‌వర్డ్‌లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను



అడుగుతారు సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు గుర్తుంచుకొండి. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవు కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారు తమ పిల్లలు వతర కుటుంబ సభ్యుల వివరాలను ఫొటోలను పేస్ బుక్ లో పెడుతుంటారు. ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారు. మీకు తెలియకపోతే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం మానుకోండి తెలిసిన మరియు నమ్మదగిన వెబ్‌సైట్‌లను మాత్రమే సందర్శించండి తెలియని వెబ్ సైట్ ల నుండి డౌన్‌లోడ్ చేయడం లేదా తెలియని వెబ్ సైట్ నుండి లింక్ లను ఓపెన్ చేయడం మానుకోండి.లాటరీ ఆఫర్‌లు మరియు ఉచిత గిఫ్ట్ లపై అనుమానం కలిగి ఉండండి మరియు జాగ్రత్తగా లింక్ లు క్లిక్ చేయండి. ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోండి సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి ప్రైవేట్ మరియు వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్‌గా ఆన్‌లైన్‌లో భాగస్వామ్యం చేయవద్దు మీరు మీ కంప్యూటర్‌ను ఉపయోగించనప్పుడు దాన్ని లాగ్ అవుట్ చేయాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీ మొబైల్‌ని యాక్సెస్ చేయడానికి ఎల్లప్పుడూ లాక్ పాస్‌వర్డ్ వేలిముద్రను కలిగి ఉండండి ఏవైనా సందేహాలు ఉంటే,మీ ఆన్‌లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి మరియు సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వండి రుణాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా డబ్బులు తీసుకున్నా. వీడియోలతో బ్లాక్ మెయిల్ చేసినా ద జాబ్ ఫ్రం హెూం ఇతర సైబర్ మోసలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా నిందితులను పట్టుకునే అవకాశాలుంటాయని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ సీనియర్ సిటిజన్ పిటి స్వామి విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు...



**హుజరాబాద్ నవంబర్ 6 (ది క్రైమ్ న్యూస్):** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి పాటు పడాలని విద్యావేత్త, చమక్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, వరంగల్ వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ మహ్మద్ ఆజమ్ తెలిపారు. రంగపూర్ గ్రామంలో హిల్ టాప్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అతిగా సెల్ వాడవద్దు అని,చెడు స్నేహానికి దూరంగా ఉండాలి అని, క్రమశిక్షణ పెంపొందిం చుకోవాలని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించే దిశగా ప్రతినిత్యం కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పేదరికం చదువుకో అడ్డుకాదని ఉన్న అవకాశాలు వినియోగించుకొని అందనంత ఎత్తుకు ఎదిగేందుకు ప్రయత్నం చేస్తుండాలన్నారు. హిల్ టాప్ సంస్థ డైరెక్టర్ తౌటం సునీల్ మాట్లాడుతు నిజాయితీ, పట్టుదలతో చేసే ఏ పని అయినా ఉత్తమ ఫలితం ఇస్తుందని ఎన్నిఅపరాధోలు ఎదురైనా విజయంకోసంప్రయత్నం చేస్తున్నాడమే విద్యార్థులకు గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని మంచి విషయాలు తెలిపిన ఆజమ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాజక్ట్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ. 1 ప్రాజక్ట్ అధికారిగా జంగిటి రాజశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వచ్చిన ఆయన ముందుగా ప్రాజక్ట్ ఆవరణలోని భద్రకాళీ ఆలయంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తన కార్యాలయాలో బాధ్యతలు చేపట్టారు. ఇక ప్రాజక్ట్ కు చెందిన పలువురు స్థానిక కార్మిక నాయకులు రాజశేఖర్ కు శాలువాలు కప్పి, పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి కేంద్ర కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. ప్రాజెక్టు ఉద్యోగులు ఎల్లవేళలా అన్ని రికార్డులలో ముందుంటారని, గత అధికారుల కంటే మిన్నగా సురక్షితంగా పనులు జరిగేందుకు సహకరిస్తామన్నారు. ఇంకా ఈ స్వాగత కార్యక్రమంలో నాయకులు జక్కుల దామోదర్, తిరుపతిరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయభాస్కర్, అధికారులు ఏ.మధు, సునీల్ ప్రసాద్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం పోలీస్ స్టేషన్ సందర్శించిన రామగుండం సిపి ఎం శ్రీనివాస్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం భరోసా కల్పించాలి పోలీస్ కమీషనర్ రామగుండం పోలీస్ కమీషనరేట్ ధర్మారం పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్‌ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రజలతో ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు లా అండ్ ఆర్డర్ ఇష్యూస్ గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. సీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు వారు చేస్తున్న విధులు పని తీరు వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని ప్రమాదాలు ఎక్కవ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ గ్రామ పంచాయతీ రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్స్ సైన్ బోర్డ్స్ రిఫ్లెక్టర్స్ స్టడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని గంజాయి, మత్తు పదార్థాల పిడియస్ రైస్ గుడుంబా సరఫరా విక్రయం అక్రమ రవాణా సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ లక్ష్మణ్ ఉన్నారు.

# భోదనను పరిశీలించిన ఐటీడీఏ అధికారి రాహుల్



**మణుగూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రతి అధ్యాపకుడు గిరిజన విద్యార్థులకు మంచి బోధనా పద్ధతిని ఎంపిక చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, అందుకు ప్రతి అధ్యాపకుడు నిష్ణాతుడై ఉండాలని ఐటిడిఎ అధికారి రాహుల్ అన్నారు. మిట్ట గూడెంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల డిగ్రీ కాలేజీలో గేస్ట్ లెక్చరర్లను అకాడమిక్ ఇయర్ వారి యొక్క పర్ఫార్మెన్స్ బట్టి వారిని కొనసాగించడానికి డెమో ద్వారా వారి యొక్క బోధనను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రతి విద్యార్థికి మన్నికైన విద్య అభ్యాసన సామర్థ్యాలు ప్రతి అంశం విద్యార్థులకు బోధిస్తే అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు చక్కగా అర్థం చేసుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుతారని ఆయన అన్నారు. గురుకులం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం లెక్చరర్లు విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఏ విధముగా విద్యార్థులకు బోధిస్తున్నది పరిశీలించడానికి విద్యార్థులతో కలిసి తరగతి గదిలో కూర్చొని సబ్జెక్టుల వారిగా ఒక్కొక్కరిని పిలిచి వారి యొక్క బోధనా నైపుణ్యత, నాణ్యతను, సృజనాత్మకతను, నైతిక విలువలను డేమో ద్వారా పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు నూతనంగా నిర్మిస్తున్న కళాశాల భవనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకుని ప్రతి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, సమయానుకూలంగా తరగతులు నిర్వహించాలని, సాయంత్రం తప్పనిసరిగా విద్యార్థుల చేత వారికి ఇష్టమైన క్రీడలను వారి చేత ఆడించి క్రీడలలోని మెలకువలను విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. అధ్యాపకుల డెమో ద్వారా ఎంపిక కొరకు 8 సబ్జెక్టులకు గాను 44 మందిని ఎంపిక చేయగా అందులో 33 మంది హాజరు కావడం జరిగిందని, వీటిలో జువాలజీ ఆరు, కామర్స్ ఏడు, తెలుగు నాలుగు, ఇంగ్లీష్ 4, కెమిస్ట్రీ 2, కంప్యూటర్ సైన్స్ 4, ఎకనామిక్ 4, హిస్టరీ 2 పోస్టులకు 33 మంది హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్ సి ఓ నాగార్జున రావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్, మరియు లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**ముత్తారం.నవంబర్.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రామగిరి స్వామి,గాదర్ల హరీష్,బోగం మల్లేశ్వరీ,పోలం మొగిలి, బిస్కుల సమతలు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు,సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య,బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప-చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు శేరు స్వామి, గట్టు రమేష్, నిమ్మతి రమేష్, మద్దెల దేవాకర్, రాజిరెడ్డి, రమేష్, తదితరులున్నారు.

# కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన రామగుండం సిపి



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు ఇక్కడ ఉండే ప్రజల గురించి కాలనీ గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ నీ అడిగి తెలుసుకున్నారు బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్‌కి స్పందించి వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ డ్రాగన్ లైట్ రోప్స్ కోన్స్ క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్ రైట్ గేర్ కిట్ హేల్మెట్, స్టోన్ గార్డ్ లాఠీ బాడీ ఫ్రొటెక్టర్ లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా విక్రయం అక్రమ రవాణా సేవించడం చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.





# చిట్కుల్లో కుల గణను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

- బీసీ కులగణన దేశానికి ఆదర్శం - ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రజల కుల, ఆర్థిక, ఉపాధి,రాజకీయ స్థితిగతులపై అంచనా
- దేశానికి రోల్ మోడల్ బీసీ కులగణన - సర్వేతో బీసీలకు సామాజిక న్యాయం
- ఆర్థిక స్థితిగతుల సేకరణతో ఉపాధి అవకాశాలు



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** పఠాన్ చేరు మండల్ చిట్కుల్ గ్రామంలో ప్రారంభమైన కుల సర్వే కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ కళాకారులచే మంత్రికి ఘన స్వాగతం డప్పు, డోలు, బోనాల కళాకారుల నృత్యాలతో మంత్రిని స్వాగతం పలికిన నీలం మధు ముదిరాజ్. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే-బీసీ కులగణన దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు మండల్ చిట్కుల్ గ్రామంలో మొదలైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా చిట్కుల్లోని చాకలి ఐలమ్మ విగ్రహనికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి. ఇంటింటి కుటుంబ సర్వేకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు ఈ సర్వే తో కులాల వారిగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత పెరుగు తుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రిజర్వేషన్లను పెంచడానికి బీసీ కులగణన దోహద పడుతుందన్నారు. బీసీ కులగణనతో బీసీలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సర్వే ఆర్థిక స్థితిగతుల అంచనాతో ఆయా వర్గాల వారికి ఉపాధి ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. బ్రిటిష్ కాలంలో 1931 వ సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత దేశంలో మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టామని వివరించారు. బీసీలకు అన్ని రకాల ప్రాధాన్యత పెంచే ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని మొదలయ్యేలా సూచనలు ఇచ్చారని తెలిపారు. ఈ సర్వే నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మంది పైగా ఎమ్యునరేటర్లను నియమించామని ఒక్కొక్క ఎమ్యునరేటర్ 150 కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారన్నారు. ఒక్కొక్క కుటుంబ సర్వే పూర్తి చేయడానికి అరగంటకు పైగా సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు ఎమ్యూనరేటర్లకు పూర్తిగా సహకరించి తమ సమగ్ర వివరాలను అందించాలని కోరారు. కుటుంబాల ఆర్థిక స్థితిగతుల వివరాల్ని ప్రభుత్వానికి అందజేసేందుకు కష్టపడుతున్న సిబ్బందికి కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణన దేశానికే రోల్ మోడల్ అని కొనియాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో బీసీ కులాల లెక్క తేలడంతో పాటు బీసీ వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లలో అవకాశాలు పెరుగుతాయి అన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులపై అంచనాకు వచ్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడానికి వీలు పడుతుందన్నారు. ముఖ్యంగా కులవృత్తుల లెక్క తేలడంతో పాటు వారికి ఆయా కులవృత్తుల్లో ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయం అందించడానికి మార్గం సులువవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంత్రి కొండా సురేఖ లాచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఫీఓ శ్రీధర్ రావు,పటాన్ చెరు తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి,ఎంపీవో హరి శంకర్ గౌడ్, చిట్కుల్ ఈఓ కవితతో పాటు జిల్లా, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ వివిధ మండల, బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సహారా బాధితులను ఆదుకోండి...



**జమ్మికుంట నవంబర్ 6 (ది క్రైమ్ న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ఆవరణలో సహారా బాధితుల సంఘం తరఫున ఈ మార్గ పూజిత రాష్ట్ర అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సహారా బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికిలో బీహార్ రాష్ట్రానికి చెందిన భారత పార్లమెంట్ సభ్యులు సుధామ ప్రసాద్ హాజరై సహారా బాధితులందరికీ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈనెల 25వ తారీకు నుండి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి అందులో మీ అందరి గొంతును నేను పార్లమెంట్లో వినిపిస్తాను అని తకు మాట ఇచ్చారు సహారా బాధితులకు పేమెంట్లు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని తాను కోరుతున్నాను అని, సుధామ ప్రసాద్ మాట్లాడారు అలాగే కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా స్పందించాలని వారు కోరారు. పోర్టల్ ద్వారా బాధాకదారులకు పేమెంట్ తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ ఆ పోర్టల్ లో జరిగే జాప్యానికి ఖాతాదారులు చాలా నష్టపోతున్నారు కంపెనీ నుండి ఖాతాదారులకు ఎలాంటి భరోసా అందడం లేదని రాష్ట్ర అధ్యక్షురాలు పూజిత మాట్లాడారు సహారా బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు కంపెనీలకే అండగా ఉంటూ ఖాతాదారులను గాలికి వదిలేస్తున్నారు అని అన్నారు వారు పెట్టిన పెట్టుబడిని తిరిగి ఇప్పించే బాధ్యత ప్రభుత్వాలకు లేదా కేంద్ర ప్రభుత్వానికి లేదా మరి అని అడిగారు ఎందుకు ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్లో బిజెపికి సంబంధించిన వారు మాట్లాడడం లేదు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట నుండి ఖాతాదారులు, సహారా ఏజెంట్లు హాజరయ్యారు సహారా బాధితుల సంఘం జిల్లా అధ్యక్షులు మధ్యలో రమేష్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రజలు చనిపోతున్నా గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సహారా సిటీ కేసు సుప్రీంకోర్టులో నడుస్తున్నది కానీ ఖాతాదారులకు సత్వర న్యాయం కోసం ఎక్కడా కేసు నడవడం లేదని అన్నారు కంపెనీకి కొత్త డిపాజిట్ల మీద ఉన్న వ్యాసా ఖాతాదారులకు పేమెంట్ ఇవ్వడం లేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పం మధునయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రజియా కే లక్ష్మీపతి భోగ శ్రీనివాస్ ఎస్ భాస్కర్ బైరి పరదేశి పి సువర్ణ బొబ్బిలి సునీత బిట్ల సంధ్యారాణి ముప్పిడి కుమార్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు జవాజి కుమారస్వామి మాట్లాడుతూ తొందరగా న్యాయం చేయకపోతే జరిగే పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని బాధ్యత వహించాలని అన్నారు.

## మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక సాయం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో పంపు డ్రైవర్గా పని చేస్తున్నటువంటి మాట్ల భాస్కర్ మాతృమూర్తి అయిన మాట్ల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార ఐక్య సమితి అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ ఆ కుటుంబాన్ని పరామర్శించి తన సానుభూతిని ప్రకటించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కు చెందిన కాలనీవాసులు ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని కాలనీవాసుల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, కాలనీవాసులు తమకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్య పరిష్కారం కొరకు తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అంబేద్కర్ నగర్ కు చెందిన యువత కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని అన్ని రంగాలలో మరింత మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించారు. ప్రజలు తమకు ఎటువంటి ఆపద వచ్చిన తన ఫోన్ నెంబర్ 79890 52619 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఓస్కుల సునీల్, ప్రధాన కార్యదర్శి శనిగరపు పవన్, సభ్యులు కొయ్యడ సునీల్, శనిగరపు శ్రీకాంత్, పుల్ల సునీల్ రాజ్, పుల్ల శ్రీకాంత్, మాజీ వార్డ్ మెంబర్ మాట్ల కుమార్, శ్రీధర్, శనిగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ఇంజనీర్‌ను కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి ఆర్జీ-త్రీ ఏరియాలోని ఓసీపీ-టు ప్రాజెక్టుకు ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాజెక్టు ఇంజనీర్ ఎంవిఎన్ఎ చంద్రశేఖర్ ను ఐఎన్టియుసి గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నాయకులంతా మర్యాదపూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డంపర్ డోజర్ సెక్షన్ల హెచ్డిలు ఎస్ఈ లు ఉపేందర్, మల్లికార్జున్, హరీష్, రవీందర్, జెఈలు రేవంత్, శ్రీనివాస్, ఉయ్యాల కుమారస్వామి, మంగయ్య, బుచ్చన్న, వెంకన్న, అంజన్న, అంజి, విజయ్, ప్రభాకర్, కిష్టయ్య, శ్యామ్సన్, స్వామి, రమేష్, శ్రీనివాస్, రఫిక్, సత్యనారాయణ, కనకయ్య, సంజీవరావు,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఐటి అధికారికి ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఐటి మేనేజర్ గా బాధ్యతలు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన బండి నారాయణ ను తోటి డివిజన్ ఉద్యోగులు బుధవారం ఆత్మీయ సన్మానంతో వీడ్కోలు తెలిపారు. సాయంత్రం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అఫిషియేటింగ్ ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, ఇతర అధికారులు ఉద్యోగ విరమణ పొందిన నారాయణకు శాలువాలు కప్పి, జ్ఞాపికను అందజేసి ఆత్మీయ సన్మానంతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అఫిషియేటింగ్ జీఎం మధుసూదన్ మాట్లాడుతూ, నారాయణ 27 సం.రాల పాటు సింగరేణిలో వివిధ హెూదాలలో పని చేసి, అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని కొనియాడరు. ఆయన ఉద్యోగ విరమణ అనంతరం ఆయన శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఇంకా ఈ కార్య క్రమంలో వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, అడిషనల్ మేనేజర్ క్వాలిటీ సుభాష్, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, రెస్క్యూ స్టేషన్ సూపరింటెండెంట్ మాధవ రావ్, ఎం.వి.టి.సి మేనేజర్ మురళీకృష్ణ, ఎస్ఇ జనార్ధన్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథన్ ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బేగంపేటలో డీఎల్పీఓ పర్యటన



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మంథని డీఎల్పీఓ కొమ్మెర. సతీష్ పర్యటించారు. పలు ప్రాంతాల్లో లీక్ అయిన వాటర్ పైప్ లైన్ లను మరమ్మతులు చేయించారు. పారిశుధ్యం పనులను పరిశీలించారు. ప్రజలు ఎవ్వరు బయట రోడ్లమీద చెత్తాచెదారం వేయవద్దని ఆయన కోరారు. పచ్చదనము పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈయన వెంట ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, పంచాయతీ సెక్రటరీ పెంచాల. రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో అరాచక పాలన సాగుతోంది

## - ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది - కుల్చివేతలు ఆపకపోతే తగిన ముల్యం చెల్లించక తప్పదు - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని చిరువ్యాపారుల దుకణాలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ కుల్చివేతలు చేస్తున్నరని కుల్చివేతలు ఆపకపోతే తగిన ముల్యం చెల్లించక తప్పదని కూల్చివేత నిలిపివేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేసారు. గోదావరిఖని మున్సిపల్ అధికారుల కుల్చివేతలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్ శ్రేణులు ముట్టడించారు. బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ కూల్చివేతలు ప్రారంభించడం సరైన విధానం కాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్పోరేషన్ కార్యాలయంలో బైఠాయించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలనపై నిరసన నినాదాలు చేశారు. పట్టణంలో కూల్చివేతలు నిలిపి వేయాలని కార్పొరేషన్ అధికారులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ చిరువ్యాపార్థులకు ఎలాంటి సమాచారం లెకుండా అకారణంగా కుల్చివేతలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే బాధితులకు న్యాయం చేసినా తర్వాతే రోడ్ల వేడల్పు చేపట్టాలని అన్నారు. గోదావరిఖని అరాచాక పాలన సాగుతోందని ఈ ప్రాంతాన్ని స్మశానం చేస్తారా అని ప్రశ్నించారు. గోదావరిఖని లో జనభా తక్కువవుతుంది ఇక్కడి వారంతా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రజలు బయపడే పరిస్థితి నెలకోంది. గత ఎన్నికల సమయంలో మార్పు తీసుకువస్తామని ఒక్క అవకాశం ఇవ్వాలని మాట్లాడి మీరు తీసుకువస్తున్న మార్పు ఇదేనా చిరు వ్యాపారులను అర్టీస్ట్ లను ఫేక్సీ బోర్డు వారి జీవితాలను రోడ్డు మీద పడేయాడమే



మార్పా అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టుగా కార్పోరేషన్ అధికారులు చేస్తున్నారు అధికారులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుండి తగిన ముల్యం చెల్లించక తప్పదన్నారు. స్దానిక చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న తరహాలో దుకణదారులకు చిరువ్యాపారుల షెడ్లు కట్టించిన తర్వాతే కుల్చివేతలు చేయాలని డిమాండ్ చేశారు. కుల్చవేతలు అపాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ ప్రజలందరితో కలసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చెస్తన్నారు. ఇష్టానుసారంగా కూల్చివేస్తూ ప్రజలను వ్యాపారులను ఆర్థికంగా కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కాంగ్రెస్ నాయకులు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ కల్వచర్ల కృష్ణవేణీ బాదె అంజలి శివకుమార్ శ్రీనివాస్ కవిత సరోజిని



నాయకులు అచ్చే వేణు నారాయణ దాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ నూతి తిరుపతి శంకర్ సదానందం మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి దొమ్మెటీ వాసు చల్లగురుగుల మెగిళి ముద్దసాని సంధ్యా రెడ్డి ఇరుగురాళ్ల శ్రావన్ రామరాజు వెంకన్న వెంకటస్వామి అనంద్ కొడిరామకృష్ణ అల్లం ఆయులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## - మహిళ పోలీసు స్టేషన్, షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత

**కరీంనగర్ టౌన్, నవంబర్6(ది క్రైమ్ న్యూస్):** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన లేదా మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని మహిళ పోలీసు స్టేషన్, షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ లో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయనితెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు. షీటీమ్స్ ద్వారా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో మహిళలు, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670759 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్



మాసంలో అందిన ఫిర్యాదులలో, 5 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 11 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఇన్స్పెక్టర్ తెలిపారు. వివిధ స్కూల్లో, కాలేజీలలో, పబ్లిక్ ప్రదేశాలలో, హుజురాబాద్, కరీంనగర్ పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థినులకు ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో షీ టీమ్ స్టాల్ ఏర్పాటు చేసి దాదాపు 5000 విద్యార్థినులకు అవగాహనా కల్పించామన్నారు. 65 హాట్స్పాట్ నిఘావుంచాగా 5 పోకిరిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించా మన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు తెలంగాణ పోలీసు వారిచే జారీ చేయబడిన టీ సేఫ్ అప్ వినియోగించుకోవాలని, మీ ప్రయాణంలో భరోసా ఇస్తుంది అని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనా గురుకుల విద్యార్థి



**ముత్తారం.నవంబర్.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దుబాసి శివచరణ్ మంథని గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు.అండర్ 14 ఖోఖో విభాగంలో ప్రతిభ కనబరిచిన శివచరణ్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపిక అయ్యాడు.ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖో ఖో పోటీల్లో మంథని గురుకుల పాఠశాల జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనా శివచరణ్ ను,విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, పీఈటీ పుష్పలత,తల్లితండ్రులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఆర్.జి -త్రీ ఏరియాలో డీపీవో పర్యటన





**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** గత కొంతకాలంగా ఆర్జీ-త్రీ ఏరియా సెంటినరికాలనీలో సింగరేణి కార్మిక కుటుంబల నీటి సమస్యలపై పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ పత్రికా ప్రకటన(2--2024) చేయగా స్పందించిన డీపీవో వీర బుచ్చయ్య సింగరేణి ఉన్నత అధికారులను పిలిపించి ఇక్కడ నీటి సమస్యల పై సింగరేణి అధికారులను డీపీవో వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా సింగరేణి కార్మిక కుటుంబలకు నీటి సమస్యలపై ప్రత్యామ్నాయ మార్గ చర్యలు చేపట్టాలని డీపీవో సింగరేణి అధికారులను సూచించగా సింగరేణి అధికారులు ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ఇంతకు ముందు వేసినటువంటి 3 బోర్ల కు మోటర్లు బిగించి వాటి ద్వారా ఫిల్టర్ బెడ్డుకు పంపించి అక్కడి నుండి సెంటేనరి కాలనీ వాసులకు నీటి సరఫరా చేస్తామని డీపీవో కి సింగరేణి ఉన్నత అధికారులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డీజీమ్ రాజేంద్ర కుమార్, డివై రామకృష్ణ, జియాలజిస్ట్ అధికారులతో పాటు పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ మహేష్,మాజీ జడ్పీటీసీ గంట రమణా రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# లోక కళ్యాణార్థమే శ్రీరామ యంత్ర రథయాత్ర

## - గోరక్షా రాష్ట్ర కమిటీ సభ్యుడు వుట్కూరి రాధాకృష్ణారెడ్డి





**కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 6 (క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పట్టణంలో అయోధ్య రామ మందిరంలో శాశ్వత ప్రతిష్ట గావింపబడుతున్న స్వర్ణ తాపడంతో చేయబడిన శ్రీరామ మహా యంత్రము రథయాత్రను కరీంనగర్‌లో శోభయమనంగా నిర్వహించారు.లోక కళ్యాణార్థమే శ్రీరామ యంత్ర రథయాత్ర అని వుట్కూరి రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. యంత్ర రథానికి గోరక్షా రాష్ట్ర కమిటీ సభ్యుడు వుట్కూరి మంజులాభార్గవీ రాధాకృష్ణారెడ్డి దంపతులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. లోక కళ్యాణ అర్థమైత అనంతరం రథయాత్ర ఇంచార్జ్ చంద్రమౌళిశర్మ మాట్లాడుతూ కాంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీస్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కాంచి పీఠంలో ఉపనిషత్ బ్రహ్మేంద్ర మండపంలో విరాజమానమై సాలగ్రామ శిలా రూపంలో ఉన్న శ్రీరామ యం త్రాన్ని పంచలోహాలతో చేయించి, బంగారు తాపడం చేయించి రథ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. అక్టోబర్ 27న తిరుపతిలో ప్రారంభమైన ఈ యాత్ర 4 రాష్ట్రాల మీదుగా త్వరలో అయోధ్యను చేరుకోనుందని తెలిపారు. ఆ అనుబంధాన్ని గుర్తు చేస్తూ శాశ్వతంగా అయోధ్యలో ప్రతిష్ఠించేందుకు పంచలోహాలతో కూడుకున్న బంగారు పూతతో కూడిన పంచ లోహ యంత్రాన్ని సాధారణ ప్రజలు దర్శించాలని స్వామీజీ సంకల్పించారని అన్నారు. ఏపి ముందు తన కుల దైవమైన కామాకి అమ్మవారిని దర్శనం చేసుకున్న జరిగిందని అన్నారు. అమ్మవారి పంచ భూత స్థానాల్లో పృథ్వీ స్థానం అయో ననికి పుత్ర కావే జననం శివునికి పం చ భూత స్థనల్లో పృథ్వీ స్థానం కాంచి ఒకటని అన్నారు. హైందవ ధర్మరక్షణకు నడుం బిగించిన కేం ద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న మహాశక్తి ఆలయానికి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యజ్ఞం ప్రవీణ్కుమార్ శర్మ, శివరామకృష్ణ, బండి సంపత్ కుమార్, అధ్యక్షుడు బండ సురేందర్రెడ్డి, కార్పోరేటర్ బండ రమణారెడ్డి, పోలీసు అధికారులు శ్రీనివాస్, వినయ్కుమార్, సృజన్రెడ్డి, జాన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న సదరు ఉత్సవాలను విజయవంతం చేయాలని అఖిలభారత యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సంద వేణి రాజేందర్ పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, అఖిల భారత యాదవ మహాసభ, అఖిల భారత యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద తేదీ 10-11-2024 ఆదివారం రోజున సాయంత్రం నాలుగు గంటల నుండి ఉత్తర తెలంగాణలో మొట్ట మొదటిసారి సదర్ ఉత్సవాలు పెద్దపల్లి కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద జరుగుతాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి యాదవులు మరియు కుల మతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్ల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు తమ్మడబోయిన ఓదెలు యాదవ్, రాష్ట్ర నాయకులు పేగడ రమేష్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, పెద్దపల్లి నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షులు నార్ల సాయి కృష్ణ యాదవ్ ముత్తారం మండల యాదవ సంఘం అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్,కొమ్ము సతీష్,కుమార్, పొలురాజు, సంతోష్, శ్రీనివాస్, అశోకు, నరేందర్ కొమ్ము లచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

## ఇరు దేశాల మధ్యసంబధాలు బలపడాలని ఆకాంక్ష

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే పక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదటి పదవీ కాలంలో ఇండో-యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేత మయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోదీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింప జేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారందర్నీ బాలకృష్ణ అభినందించారు.



# స్పెషల్ సీమ చింతకాయలు..

## ఎక్కడైనా కనిపిస్తే అసలు వదలకండి.. తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..





సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్-సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్- సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి. చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింతకాయలు మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింతకాయలో విటమిన్-ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. అలా బరువు తగ్గాలనుకునేవారికి సీమచింత మంచి ప్రత్యామ్నాయం. గర్భిణీలు, బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిదని చెబుతున్నారు. వగరుగా వుండే చీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదని చెబుతున్నారు.

## ఆరోగ్యానికి మేలు చేసే సోంపు షర్బత్..

### శరీర ఉష్ణోగ్రతను ఐసులా కరిగించే సూపర్ డ్రింక్ మీ కోసం..






ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతోంది. ఏసీలు, కూలర్లు, శీతల పానీయాల వినియోగం పెరిగింది. ఐస్‌క్రీమ్‌ల నుండి స్మూతీస్ వరకు, లస్సీ నుండి ఇంట్లో తయారుచేసిన నిమ్మరసం, మజ్జిగ వరకు అందరూ ఆరోగ్యకరమైన, శరీరానికి చలువ చేసే ఆహారాన్ని కోరుకుంటున్నారు.. బాటిల్, రిఫ్రిజిరేటెడ్ పానీయాలు కెమికల్ ఆధారంగా తయారు చేస్తారు. కాబట్టి అవి వాటి ప్రత్యేక రుచిని కలిగి ఉంటాయి. కానీ, ఇంట్లో తయారుచేసిన జ్యూస్‌లు మరింత రుచిని కలిగి ఉంటాయి. అలాంటిదే వేసవిలో మనకు చలువు చేసే ఒక పానీయం ఉంది. ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోగల ఈ షర్బత్ ఎండవేడిమి, మంటను తగ్గించి మిమ్మల్నీ కూల్‌గా ఉంచుతుంది. అదేంటో ఇక్కడ తెలుసుకుందాం. సాధారణంగా మనమందరం సోంపును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తాము. చాలా మంది దీనిని వివిధ డెజర్ట్‌లకు కూడా కలుపుతారు. సోంపు షర్బత్ అనేది ప్రజలందరికీ ఎంతగానో నచ్చే చల్లని జ్యూస్. ఇది సాధారణంగా పసుపు రంగులో ఉంటుంది. దాని ప్రత్యేకమైన రుచి, వాసనకు పేరుగాంచింది. ఇది వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శ్రమపడాల్సిన అవసరం కూడా ఉండదు. ఇది శరీరంలోని వేడి నుండి ఉపశమనాన్ని అందజేయడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సోంపు షర్బత్‌ను తయారు చేయడానికి ప్రధాన పదార్థాలు సోంపు గింజలు, నిమ్మకాయ రసం, చక్కెర, నీరు. ఇకపోతే, ముందుగా ఈ సోంపు ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలించినట్టయితే.. 1. జీర్ణక్రియలో.. ఇది జీర్ణక్రియను ప్రోత్సహించడానికి వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇవి మంచి జీర్ణక్రియకు సహాయపడతాయి. అందుకే మనం ఎప్పుడు హోటల్ కి డిన్నర్ కి వెళితే భోజనం అయ్యాక సోంపు అందిస్తారు. 2 . ఫ్రెషెన్స్ బ్రీత్ .. యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. దీని కారణంగా సోంపు నమలడం వల్ల శ్వాసను తాజాగా ఉంచుతుంది. ఇది లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించేందుకు సహాయపడుతుంది. 3. మలబద్ధకం కోసం ప్రయోజనకరమైన.. సోంపు తేలికపాటి భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది ప్రేగు కదలికను ప్రేరేపిస్తుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయ పడుతుంది. 4. కడుపులో మంటను తగ్గిస్తుంది.. కడుపులో గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడే కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలోని కండరాలను సడలించడం, గ్యాస్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా ఉబ్బరం, కడుపులో అసౌకర్యాన్ని తగ్గించడంలో సోంపు బాగా సహాయపడుతుంది. 5. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. సోంపు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్తం చేయడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇది మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మీరు క్రమం తప్పకుండా సోంపును తీసుకుంటే అది మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సోంపుతో షర్బత్ తయారీకి కావాల్సిన పదార్థాలు, ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. 2 టేబుల్ స్పూన్లు సోంపు 1/2 కప్పు చక్కెర మీరు కావాలంటే చక్కెరకు బదులుగా తేనెను కూడా ఉపయోగించవచ్చు. 1 నిమ్మకాయ రసం 1 లీటరు నీరు తాజా పుదీనా ఆకులు మరింత రుచి కోసం, రోజ్ వాటర్ ను కొద్దిగా కలుపుకోవచ్చు. సోంపు షర్బత్ ఆరోగ్య ప్రయోజనాలు: సోంపు షర్బత్ జీవక్రియను పెంచి, కొవ్వు కరుగుటకు సహాయపడుతుంది. శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగి, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. సోంపు షర్బత్ చల్లగా ఉండటం వల్ల శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. తిన్న తర్వాత తీసుకుంటే, నోటి దుర్వాసనను తొలగిస్తుంది. సోంపు గింజల్లో యాంటి బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, నోటి దుర్వాసనను తొలగిస్తాయి. సోంపు షర్బత్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఏదైనా సరే మోతాదుకు మించి తీసుకోవటం మంచిది కాదు.

## బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?



చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్ఫరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.



### కొబ్బరి నీళ్లు ఏ టైమ్‌లో తాగాలి..?

## డాక్టర్లు ఏం చెబుతున్నారంటే





సమ్మర్ సీజన్‌లో ఇష్టమైన పండ్లు తింటే ఆ మజాయే వేరు. మామిడి పండ్లు, ముంజలను తినడానికి చాలామంది ఇష్టం చూపుతారు. అయితే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం కూడా. అందుకే బాడీని కూల్ చేసే వాటిని తీసుకోవాలి. అందులో మొదటిది కొబ్బరినీళ్లు. ఒక కొబ్బరి బోండం నీళ్లు తాగితే రోజంతా హుషారుగా ఉండవచ్చు. అదే సమయంలో బాడీని కూల్ చేస్తుంది కూడా. కొబ్బరి నీళ్లలో కాల్షియం, మాంగనీస్ లాంటివి ఉంటాయి. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అయితే చాలామంది సమయ పాలన లేకుండా కొబ్బరి నీళ్లు తాగుతుంటాయి. అయితే సమయంలో తాగడం అనేది కూడా తెలుసుకోవాలి. కొబ్బరినీళ్లు ఏ సమయంలో తాగాలి అనే ప్రశ్న చాలమంది ఉంది. కొంతమంది ఖాళీ కడుపుతో తీసుకుంటే.. మరికొందరు మధ్యాహ్నం తాగడం మంచిదని భావిస్తుంటారు. ఈ విషయమై జైపూర్‌కు చెందిన డైటీషియన్ మాట్లాడుతూ భోజనంతో లేదా తర్వాత అసలు తాగకూడు. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీటిని తాగాలి. అయితే, ఖాళీ కడుపుతో ఈ హెల్తీ డ్రింక్ తాగడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయాన్నే తాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అంతేకాదు బరువును తగ్గిస్తుంది కూడా. కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరం అనేక వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యల నుండి రక్షించబడుతుంది. అయితే సమస్యలతో భాధపడేవారు నిపుణుల సలహా మేరకు మధ్యాహ్నం కూడా తాగవచ్చు. సమ్మర్ సీజన్ కాబట్టి కొబ్బరి నీరు తీసుకోవడం ముఖ్యం. కానీ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇది అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది కాబట్టి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. అలాంటివారు డాక్టర్ల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.

## ఈ ఐదుగురు మెంతులకు దూరంగా ఉండాలి.. లేకుంటే ప్రమాదమే..!



అనేక ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి, అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి మెంతి గింజలను తీసుకుంటారు. మెంతి గింజల వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అయితే ఆహారం రుచిని పెంచేందుకు ఈ గింజలను రకరకాలుగా ఉపయోగిస్తాం. మెంతి గింజలను సాధారణంగా ఔషధంగా లేదా ఆహారంతో తీసుకుంటారు. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి. కానీ కొంతమంది మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కోవచ్చు. మీ శరీరంలో కింద పేర్కొన్న కొన్ని సమస్యలు ఉంటే, మీరు మెంతులు తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మెంతులను ఎవరు తీసుకోకూడదు డయాబెటిస్: మెంతి గింజలు చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే కొన్ని సందర్భాల్లో దీని వినియోగం మధుమేహాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. మధుమేహ రోగులు మెంతి గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి. అలర్జీ: కొందరికి మెంతి గింజల వల్ల అలర్జీ రావచ్చు. అందువల్ల మీరు మెంతులు వైద్యపరమైన ప్రతిచర్య ఏదైనా సూచనను కలిగి ఉంటే, మీరు దానిని నివారించాలి. అల్సర్: మెంతుల వినియోగం అల్సర్ రోగులకు హానికరం. ఈ రోగులు మెంతి గింజలను తీసుకోవడం ద్వారా సమస్యలను ఎదుర్కొంటారు. హార్మోన్ల అసమతుల్యత: కొన్ని సందర్భాల్లో మెంతి గింజల అధిక వినియోగం హార్మోన్ల స్థాయిలను భంగం చేస్తుంది. అందుకే హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఉన్న వ్యక్తులు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. శరీర ఉష్ణోగ్రత అసమతుల్యత: కొంతమందికి మెంతులను తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో అసమతుల్యత ఏర్పడవచ్చు. ఇది శారీరక సమస్యలను కలిగిస్తుంది. ఈ సమస్యలన్నీ ప్రతి వ్యక్తికి రావని గమనించండి. అయితే మీకు ఈ సమస్యలు ఏవైనా ఉంటే మీరు మెంతి గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

## అలోవేరా జ్యూస్ తయారీతో అదిరిపోయే లాభాలు..

# నెలనెలా లక్షల్లో ఆదాయం

ప్రస్తుత రోజుల్లో యువత ఉద్యోగం కంటే వ్యాపారమే మేలని భావిస్తుంది. అయితే వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారు మంచి వ్యాపారాల కోసం అన్వేషిస్తూ ఉన్నారు. బంపర్ ఆదాయం వచ్చే అవకాశం ఉన్న వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాదంతా మంచి ఆదాయం ఇచ్చే వ్యాపారాల వైపు యువత ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో భారీ సామర్థ్యంతో వ్యాపారాన్ని నిర్వహించాలనుకునే వారు నెలనెలా లక్షల్లో ఆదాయాన్ని పొందాలని కోరుకుంటూ ఉంటారు. కాబట్టి అలోవెరా జ్యూస్ తయారీ యూనిట్ ద్వారా లక్షల్లో ఆదాయం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలోవేరా అంటే కలబంద, మన రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఈ మొక్క ఉంటుంది. అయితే ఈ మొక్క ద్వారా శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, మినరల్స్ అందించవచ్చని చాలా మందికి తెలియదు. అలాగే ఈ మొక్కకు



యాంటీబయాటిక్, యాంటీ ఫంగల్ వంటి లక్షణాలు ఉన్నాయి. కలబందకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అలోవేరా జ్యూస్ తయారీ వ్యాపారం చాలా లాభదాయకంగా ఉంటుంది. కాబట్టి అలోవేరా జ్యూస్ వ్యాపారాన్ని పెట్టాలంటే ఎంత పెట్టుబడి కావాలి? వంటి విషయాలను ఓ సారి తెలుసుకుందాం. అలోవేరా జ్యూస్ వ్యాపారానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) అలోవెరా జ్యూస్ బిజినెస్ ప్రాజెక్ట్ కాస్ట్ రూ.26.56 లక్షలుగా ఉంది. అయితే పెట్టుబడిదారుడు కేవలం రూ.2.66 లక్షలు మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తాన్ని ఫైనాన్స్ చేయవచ్చు. మీకు రూ. 18.90 లక్షల టర్మ్ లోన్ లభిస్తుంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం రూ. 5 లక్షలు ఫైనాన్స్ చేస్తారు. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఉద్యోగ్ ఆధార్ నమోదు, ఉత్పత్తి బ్రాండ్ పేరు అవసరం అవుతుంది. అలోవేరా జ్యూస్ తయారీ వ్యాపారం నుంచి సంవత్సరానికి రూ. 13 లక్షల కంటే ఎక్కువ సంపాదించవచ్చు. మొదటి సంవత్సరంలో దాదాపు రూ.3.03 లక్షల లాభం ఉంటుంది. రెండో ఏడాది రూ.4.15 లక్షలు, మూడో ఏడాది రూ.7.76 లక్షలు లాభం ఉంటుంది. దీని తరువాత, ఈ లాభం వేగంగా పెరుగుతుంది. ముఖ్యంగా ఐదో సంవత్సరంలో దాదాపు రూ.13.88 లక్షల లాభం ఉంటుంది.

## ఎల్ఐసీ నుంచి కొత్త ప్లాన్.. భారీ ఆదాయం.. ప్రీమియం, నియమాలు ఏంటి?

దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ సరికొత్త ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి భారీ లాభాలను పొందుతారు. ఈ కొత్త ప్లాన్ పేరు లైఫ్ ఇన్సరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఇండెక్స్ ప్లస్. ఈ పథకం పెట్టుబడిదారులు క్రమ పద్ధతిలో ప్రీమియం చెల్లించాల్సిన వ్యక్తుల కోసం ఉద్దేశించబడింది. ఎల్ఐసీ ఈ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే ఇది మొత్తం పాలసీ కాలవ్యవధికి పొదుపుతో జీవిత బీమా కవరేజీని అందిస్తుంది. ఎల్ఐసీ ఈ ప్రత్యేక ప్లాన్ గురించి తెలుసుకోండి. లాక్ ఇన్ పీరియడ్ ఎంతకాలం ఉంటుంది? ఈ కొత్త పథకం లాక్ ఇన్ పీరియడ్ 5 సంవత్సరాలు. అప్పుడు పాలసీదారు కొన్ని నిబంధనలు, షరతులకు లోబడి యూనిట్లను పాక్షికంగా ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. ఎల్ఐసి సమాచారం ఇస్తూ వార్షిక ప్రీమియం శాతంగా లెక్కించబడిన హామీ అదనపు మొత్తాన్ని మిగిలిన పాలసీ సంవత్సరాల తర్వాత యూనిట్ ఫండ్‌కు జోడిస్తుంది. నియమం ఏమిటి? బీమా ప్లాన్ కోసం పాలసీదారుడి వయస్సు కనీసం 90 రోజులు ఉండాలి. అయితే పాలసీదారుని మొత్తాన్ని బట్టి వయస్సు 50 లేదా 60 సంవత్సరాల వరకు ఉండవచ్చు. 90 రోజులు, 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పాలసీదారుల కోసం, ప్రాథమిక బీమా మొత్తం వార్షిక ప్రీమియం కంటే 7 నుండి 10 రెట్లు వరకు నిర్ణయించబడుతుంది. బీమా పాలసీ ప్రీమియం పాలసీదారుడి వయస్సు ఆధారంగా నిర్ణయించబడుతుంది. ప్రీమియం ఎంత ఉంటుంది? వార్షిక ప్రీమియం ఆధారంగా బీమా పథకం గరిష్టంగా 25 సంవత్సరాలు, కనిష్టంగా 10 నుండి 15 సంవత్సరాలు ఉంటుంది. పాలసీ వ్యవధి ప్రీమియం చెల్లింపు వ్యవధితో సరిపోలడం చాలా ముఖ్యం. మీరు వార్షిక చెల్లింపు చేస్తే, మీరు 30 వేల రూపాయలు చెల్లించాలి. 6 నెలలకు ఒకసారి చెల్లించే వారు రూ.15,000




చెల్లించాలి. పాలసీదారు త్రైమాసిక స్థిర ప్రీమియం రూ. 7,500, నెలవారీ ప్రీమియం రూ. 2,500 ఉంది. మీరు ఈ 2 ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు ఈ స్కీమ్‌లో పాలసీదారులు ప్రీమియంను పెట్టుబడి పెట్టగల రెండు ఫండ్‌ల మధ్య ఎంపికను కలిగి ఉంటారు. అందించే రెండు ఎంపికలు ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్, ఫ్లెక్సీ స్మార్ట్ గ్రోత్ ఫండ్. ఈ ఫండ్‌లు ప్రధానంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ 100 ఇండెక్స్ లేదా ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 ఇండెక్స్‌లో భాగమైన ఎంచుకున్న స్టాక్‌లలో పెట్టుబడి పెడతాయి. పాలసీ హోల్డర్లు మొదట్లో ఒక ఫండ్‌ని ఎంచుకుని, ఆ తర్వాత వారి అవసరానికి అనుగుణంగా మారవచ్చు.

## సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా కారు రుణం ఇస్తారా? అసలైన నిబంధనలు తెలిస్తే షాక్

ఇటీవల కాలంలో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రుణం తీసుకోవడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా వ్యక్తిగత, గృహ లేదా కారు రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వివిధ రకాల రుణాల కోసం దరఖాస్తు చేసేటప్పుడు అధిక సిబిల్ స్కోర్‌ను నిర్వహించడం చాలా కీలకం. అధిక క్రెడిట్ స్కోర్ విశ్వసనీయత, బాధ్యతాయుతమైన క్రెడిట్ ప్రవర్తనను సూచిస్తుంది. ఇది అగ్ర బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌లు అందించే వాహన రుణాలను తక్కువ వడ్డీ రేట్లతో పొందే అవకాశాన్ని ఇస్తుంది. కారు లోన్ లేదా మరేదైనా ఇతర రకమైన రుణం కోసం అర్హత పొందాలంటే వ్యక్తులు తప్పనిసరిగా అధిక క్రెడిట్ స్కోర్‌ని కలిగి ఉండాలి. సిబిల్ స్కోర్ అనేది 300 నుంచి 900 వరకు స్కోర్ ఇచ్చే మీ క్రెడిట్ నివేదిక. మీ స్కోర్ 900కి దగ్గరగా ఉన్న కొద్దీ మీ క్రెడిట్ రేటింగ్ బాగుందని అర్థరం అందువల్ల రుణం కోసం దరఖాస్తు చేసినప్పుడు, మీ క్రెడిట్ చరిత్రను సమీక్షించి క్రెడిట్ నివేదికను రూపొందించడం ద్వారా మీ బ్యాంక్ మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేస్తుంది. ఈ నేపథ్యంలో కారు లోన్ పొందాలంటే క్రెడిట్ స్కోర్ ఎంత శాతం ఉండాలో? ఓ సారి తెలుసుకుందాం. క్రెడిట్ స్కోర్ అంటే రుణగ్రహీతకు సంబంధించిన క్రెడిట్ చరిత్రతో పాటు రుణ చెల్లింపు చరిత్ర రికార్డుగా ఉంటుంది. క్రెడిట్ రిపోర్ట్ అనేది బ్యాంకులు, క్రెడిట్ కార్డ్ కంపెనీలు, కలెక్షన్ ఏజెన్సీలు, ప్రభుత్వ సంస్థలతో సహా వివిధ వనరుల నుంచి పొందిన రుణగ్రహీతకు సంబంధించిన క్రెడిట్ చరిత్రకు ఆధారంగా ఉంటుంది. అదనంగా రుణగ్రహీత క్రెడిట్ స్కోర్ వారి క్రెడిట్ యోగ్యతను నిర్ణయించడానికి క్రెడిట్ డేటాను అంచనా వేసే గణిత అల్గారిథమ్ ద్వారా రూపొందించబడుతుంది. క్రెడిట్ స్కోర్ అభివృద్ధి చెందడానికి సమయం పడుతుంది. ఆమోదయోగ్యమైన క్రెడిట్ స్కోర్‌ను సాధించడానికి తరచుగా 18 నుండి 36 నెలలు లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ వినియోగం పడుతుంది. కారు లోన్ విషయానికి వస్తే కారు రుణానికి అవసరమైన కనీస సిబిల్ స్కోర్ రుణదాత యొక్క ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. అలాగే ఆదాయం, ప్రస్తుత రుణం, ఉద్యోగ స్థిరత్వం. డౌన్ పేమెంట్ మొత్తం వంటి ఇతర పరిగణనలపై ఆధారపడి ఉంటుంది. చాలా మంది రుణదాతలు కారు రుణం కోసం అర్హత పొందేందుకు కనీసం 700 సిబిల్ స్కోర్‌తో రుణగ్రహీతలను ఇష్టపడతారు. అధిక



క్రెడిట్ స్కోర్ మీ కారు లోన్‌పై తగ్గిన వడ్డీ రేటును పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. రుణం జీవితకాలంలో మీ డబ్బును ఆదా చేస్తుంది. మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి, వారు మీ ఆదాయం, ఉపాధి స్థిరత్వం, రుణం-ఆదాయ నిష్పత్తి, ఇతర ప్రమాణాలను పరిశీలిస్తే క్రెడిట్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకోరు. మీ క్రెడిట్ స్కోరు 700 కంటే తక్కువగా ఉంటే మీరు ఇప్పటికీ కారు లోన్‌ను పొందగలుగుతారు. కానీ మీరు అధిక వడ్డీ రేట్లు చెల్లించాల్సి రావచ్చు లేదా కఠినమైన రుణ పరిమితులను అంగీకరించాలి. అలాంటి పరిస్థితుల్లో మీరు కారు లోన్ కోసం దరఖాస్తు చేసే ముందు ఆన్-టైమ్ చెల్లింపులు చేయడం, ఇప్పటికే ఉన్న రుణాన్ని తగ్గించడంతో పాటు మంచి క్రెడిట్ వినియోగ నిష్పత్తిని ఉంచడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచవచ్చు.

## మీరు కొనుగోలు చేసిన మెడిసిన్ నకిలీవా? అది నిజమైనవా? ఇలా తెలుసుకోండి



ఇటీవలి కాలంలో మెడికల్ దుకాణాల నుంచి మందులు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగింది. జలుబు, దగ్గు వస్తే వైద్యులను సంప్రదించకుండా నేరుగా మెడికల్ స్టోర్ నుంచి మందులు వాడుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో మీరు కొనుగోలు చేసే ఔషధం నకిలీదేనని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నకిలీ మందులను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం ముఖ్యం. ఘజియాబాద్ జిల్లా ఆసుపత్రిలోని ఫార్మా విభాగానికి చెందిన డాక్టర్ జతీందర్ కుమార్ కొన్ని సూచనలు చేశారు. కోడ్‌ని తనిఖీ చేయండి: మీరు ఔషధాన్ని కొనుగోలు చేసినప్పుడు దాని కోడ్‌ని తనిఖీ చేయండి. రూ.100 కంటే ఎక్కువ ఖరీదు చేసే మందులకు కచ్చితంగా క్యూఆర్ కోడ్ ఉంటుంది. కోడ్ లేకుండా ఔషధం కొనుగోలు చేయవద్దు. కోడ్ లేని మందులు నకిలీవి కావచ్చు. ఔషధం పేరు: మీరు ఔషధాన్ని కొనుగోలు చేసినప్పుడు దాని పేరును ఇంటర్నెట్‌లో శోధించండి. మీరు ఇప్పుడు కొనుగోలు చేసిన ఔషధం ప్యాకేజింగ్, స్పెల్లింగ్‌లో ఏదైనా తప్పు ఉందా? దాన్ని తనిఖీ చేయండి. మీరు కొనుగోలు చేసే ఔషధం సీల్డ్ ప్యాక్‌లో వస్తుందా లేదా అని కూడా తనిఖీ చేయండి. సీల్ లేని మందులు కూడా నకిలీ కావచ్చు. ఔషధ నాణ్యత: మంచి మందులు, బ్రాండెడ్ మందులు ఎల్లప్పుడూ ఫ్యాక్టరీలో తయారు చేయబడినవిగా కనిపిస్తాయి. అలాగే వాటిపై సరైన బ్రాండ్ పేరు ఉంటుంది. అయితే మీ మాత్రలు పగుళ్లుగా ఉన్నాయా లేదా బబుల్ కోటింగ్ కలిగి ఉన్నాయో చూడండి.

## డీఏ పెంపుతో బోలెడన్ని లాభాలు.. ఉద్యోగులకు ఆ విషయాలపై అవగాహన మస్ట్..!

డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్), డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)ని 4 శాతం పెంచాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్‌లకు మొత్తం డీఏ వారి మూల వేతనంలో 50 శాతానికి సమానంగా ఉంటుంది. డియర్‌నెస్ రిలీఫ్, డియర్‌నెస్ అలవెన్స్‌కు సంబంధించిన మొత్తం వార్షిక ప్రభావం రూ. 12,868.72 కోట్లుగా ఉంది. డీఏ పెంపు వల్ల 67.95 లక్షలు, రూ.49.18 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ఈ నిర్ణయం వల్ల రవాణా, డిప్యూటేషన్, క్యాంటీన్ అలవెన్సులు 25% పెరుగుతాయని నిపుణుల అంచనా. అయితే డీఏ పెంపు పరిధిలోకి వచ్చే వారికి ఓ ఆరు విషయాలపై అవగాహన అవసరమని నిపుణులు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిపుణులు వివరించే సూచనలను ఓ సారి తెలుసుకుందాం.కంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ రేట్లు జనవరి 1, 2024 నాటికి వారి మూల వేతనంలో 46 శాతం నుంచి 50 శాతానికి పెరుగుతాయి. సవరించిన పే స్ట్రక్చర్‌లోని బేసిక్ పే అనేది 7వ సీపీసీకు సంబంధించిన ప్రభుత్వం ఆమోదించిన సిఫార్సులకు అనుగుణంగా పే మ్యాట్రిక్స్‌లో పేర్కొన్న స్థాయిలో డ్రా చేసిన వేతనాన్ని సూచిస్తుంది. ఇది ప్రత్యేక చెల్లింపు వంటి అన్ని ఇతర రకాల చెల్లింపులను మినహాయిస్తుంది. డియర్‌నెస్ అలవెన్స్ జీతంలో ప్రత్యేక భాగంగా ఉంటుంది. అలాగే ఎఫ్ఆర్ 9(21) ప్రకారం చెల్లింపుగా పరిగణించరు. 50 పైసలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాలకు డియర్‌నెస్ అలవెన్స్ చెల్లింపు తదుపరి మొత్తం రూపాయికి పూర్తి చేస్తారు. అయితే 50 పైసల కంటే తక్కువ మొత్తాలు విస్మరిస్తారనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. డియర్‌నెస్ అలవెన్స్ బకాయిలు మార్చి 2024 జీతం పంపిణీ తేదీ కంటే ముందు చెల్లింరు. ఈ ఆదేశాలు రక్షణ సేవల అంచనాల నుంచి వేతనం పొందే సైనికేతర సిబ్బందికి కూడా వర్తిస్తాయి. ఏదైనా అనుబంధిత ఖర్చులు తప్పనిసరిగా డిఫెన్స్ సర్వీసెస్ ఎస్టిమేట్స్‌కు సంబంధించిన హెడ్‌కు కేటాయిస్తారు. రైల్వే మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ వరుసగా రైల్వే, సాయుధ దళాల ఉద్యోగుల కోసం వేర్వేరు ఆదేశాలను ప్రచురిస్తాయి. డీఏ, డీఆర్ వినియోగదారుల ధరల సూచికను ఉపయోగించి సంవత్సరానికి రెండుసార్లు సవరిస్తారు. ప్రారంభ నవీకరణ, జనవరి 1 నుంచి అమలులోకి వస్తుంది. సాధారణంగా హోలీ పండుగకు కొంతకాలం ముందు వెల్లడి చేస్తారు. ఇదిలా ఉండగా జూలై 1 నుంచి అమలులోకి వచ్చే రెండవ అప్‌డేట్ సాధారణంగా దుర్గా పూజ వేడుకకు ముందే నిర్ణయిస్తారు. డీఏ అనేది ఆల్-ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌ను ఉపయోగించి నిర్ణయిస్తారు. ఇది కాలక్రమేణా సాధారణ వస్తువుల ఖర్చులు ఎలా హెచ్చుతగ్గులకు గురవుతాయో సూచిస్తుంది.

## రైళ్లలో ప్రయాణించేటప్పుడు మహిళలకు ఎలాంటి హక్కులు ఉంటాయో తెలుసా?




మీరు భారతీయ రైల్వేలలో ప్రయాణించినప్పుడల్లా మీ హక్కులు, రైల్వే నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణ ప్రయాణీకుల కోసం రైల్వే అనేక నిబంధనలను రూపొందించింది. దీంతో ప్రజల రాకపోకలు సులభతరంగా మారాయి. అదేవిధంగా రైల్వే కూడా మహిళల కోసం అనేక నియమాలను రూపొందించింది. ఇందులో మహిళలు ఒంటరిగా ప్రయాణించి టిక్కెట్టు పొందలేకపోతే వారికి ఎలాంటి హక్కులు లభిస్తాయి? వారి కోసం ఎన్నో నిబంధనలు రూపొందించారు. ఇలాంటి హక్కులు సామాన్యులకు అస్సలు తెలియవు. అందువల్ల ఈ నియమాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. రైల్వేలో మహిళా కోటాలో 45 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుంది. దీనితో పాటు 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు కూడా ఈ మహిళలతో ప్రయాణించవచ్చు. ఆమె మహిళల కోటాలో మాత్రమే ఉంటారు. ఇంతకుముందు స్లీపర్ క్లాస్‌లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదుపాయం ఇప్పుడు ఏసీలో కూడా అందుబాటులోకి వచ్చింది. రైలులో ప్రయాణించేటప్పుడు మహిళలు ఈ హక్కులు ట్రైన్‌లో రిజర్వేషన్లు లేకుంటే లేదా టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తే టీటీఈ మహిళలను రైలు నుంచి దించలేరు. భారతీయ రైల్వే చట్టం ప్రకారం, మహిళ తన రైలు ప్రయాణాన్ని కొన్ని షరతులతో కొనసాగించడానికి అనుమతించబడింది. ఇది కాకుండా, రైలులో ఒక మహిళ ఒంటరిగా ప్రయాణిస్తుంటే, ఆమె టీటీఈతో మాట్లాడి తన సీటును మార్చవచ్చు. రైళ్లలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు హక్కులు ఉన్నాయి. అయితే ఒక మహిళా ప్రయాణికురాలు రైలులో ప్రయాణిస్తుంటే టిక్కెట్టు లేకుంటే, అటువంటి పరిస్థితిలో ఆమెను రైలు బోగీ నుండి బయటకు దించలేరు. %ుజు% తదుపరి స్టేషన్‌లో టికెట్ పొందమని మహిళకు విజ్ఞప్తి చేయవచ్చు. స్త్రీ వద్ద డబ్బు లేకపోతే ఆమెపై ఎలాంటి ఒత్తిడి చేయడానికి వీలు లేదు. ఈ చట్టం 1989లో రూపొందించబడింది. రాష్ట్రపతి నుంచి పోలీస్ మెడల్, ఇండియన్ పోలీస్ అవార్డు పొందిన మహిళలకు ఛార్జీలలో 50 శాతం రాయితీ ఇస్తారు. ఇది కాకుండా యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల భార్యలకు కూడా ఛార్జీలలో రాయితీ లభిస్తుంది. 182 హెల్ప్‌లైన్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో మహిళలు భద్రతకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చు.

## ఖర్చుల అదుపు ఆ వయస్సులో చాలా కీలకం.. డబ్బు నిర్వహణలో కీలక సూచనలు




ప్రస్తుత ప్రపంచంలో డబ్బు అనేది అత్యంత ముఖ్యమైన వనరుల్లో ఒకటిగా ఉంది. అయితే యుక్తవయస్కులకు ఆర్థిక అక్షరాస్యత చాలా అరుదుగా బోధిస్తారు. అందువల్ల చాలా మంది వ్యక్తులు డబ్బు నిర్వహణ గురించి చాలా తక్కువ ఆలోచనతో పెరుగుతారు. పెట్టుబడులు, పొదుపులు, బడ్జెట్ వంటి అంశాలను ఎదుర్కొన్నప్పుడు నిమగ్నమైపోతారు. యుక్తవయసులో మనం నేర్చుకునే విషయాలు జీవితాంతం మనతోనే ఉంటాయి. అందువల్ల యుక్తవయస్కులకు మంచి డబ్బు అలవాట్లను నేర్పించాలని నిపుణులు వివరిస్తున్నారు. పిల్లల మాదిరిగా కాకుండా యువకులు ప్రాథమిక డబ్బు విషయాలను గ్రహించడానికి, డబ్బుకు ప్రాముఖ్యతను అర్థం చేసుకునే మానసిక స్థితితో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక భద్రతకు టీనేజర్స్ నిపుణులు ఇచ్చే సూచనలు సలహాలను ఓ సారి తెలుసుకుందాం. పాకెట్ మనీ నెలవారీ లేదా వారానికోసారి పాకెట్ మనీ ఇవ్వడం వల్ల యువకులు తమ డబ్బును నిర్వహించేలా ప్రేరేపిస్తారు. మీ పిల్లలు ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బు పొందడానికి అనుమతించే బదులు, ఒక సెట్ అలవెన్స్ ఇవ్వడం వల్ల వారి డబ్బును ట్రాక్ చేయడం టీనేజర్లకు నేర్పుతుంది. వారు పొందాలనుకునే దాని కోసం డబ్బును ఆదా చేయడంతో న్యాయపరంగా ఖర్చు చేయడం వంటి నిర్ణయాలు తీసుకునేలా ఇది వారిని ప్రేరేపిస్తుంది. ఆర్థిక విద్య టీనేజర్లకు పొదుపు ఖాతా అంటే ఏంటి? ఫిక్స్‌డ్ డిపాజిట్ అంటే ఏంటి? మ్యూచువల్ ఫండ్స్, డెట్ ఎలా పనిచేస్తుంది? లాంటి ప్రాథమిక అంశాలను నేర్పాలి. వీలైతే మీరు వారి కోసం బ్యాంక్ ఖాతాను కూడా తెరవవచ్చు. తద్వారా వారు బ్యాంకింగ్ వ్యవస్థ గురించి తెలుసుకుంటారు. ఈ విధంగా వారు 'లాభ-నష్టాల' లెక్కలతో పాటు ఆర్థిక నిర్వహణను నేర్చుకుంటారు. పొదుపు ప్రోత్సాహం టీనేజ్‌లో అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా వచ్చిన సంపాదనలో కచ్చితంగా పొదుపు చేసేలా వారిని ప్రోత్సహించాలి. టీనేజర్లకు చిన్న పొదుపు లక్ష్యాలను కూడా సెట్ చేయడం ద్వారా లక్ష్యాలను సాధించడానికి వారిని ప్రోత్సహించడానికి రివార్డ్ సిస్టమ్‌ను పరిచయం చేయవచ్చు. ఖర్చులను ట్రాక్ చేయడం ఒకరి ఖర్చులను ట్రాక్ చేయడం వ్యక్తికి వారి ఖర్చు అలవాట్లలో ఒక నమూనాను చూడటానికి సహాయపడుతుంది. వారు ఎలా ఖర్చు చేస్తున్నారో? తెలుసుకోవడం ద్వారా టీనేజ్ వారి ఆర్థిక నిర్ణయాధికారాన్ని బాగా అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా డబ్బు-ట్రాకింగ్ యాప్‌లను ట్రాక్ చేయవచ్చు. గృహ బడ్జెటింగ్ ఇంటి ఖర్చుల్లో టీనేజర్లను పాల్గొనేలా చేయడం వారికి ఖర్చులపై అవగాహన కల్పించవచ్చు. విద్యుత్, నీరు, బీమా,ఇతర యుటిలిటీ బిల్లుల గురించి తెలియజేయడం వల్ల ఖర్చులపై అవగాహన వస్తుంది. ముఖ్యంగా గృహ అవసరాలకు అనువైన వస్తువుల కొనుగోలు చేసే సమయంలో వారిని మన వెంట తీసుకెళ్లడం ద్వారా ఆర్థిక నిర్వహణపై ఆలోచన ఉంటుంది.

## వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు.. ఎప్పుడంటే..?



చైనా టెక్నాలజీ సంస్థ వన్ ప్లస్ తన వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్‌ను ఏప్రిల్ ఒకటో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్ తో పని చేస్తుంది. వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్ ధర రూ.25 వేలు ఉండొచ్చునని భావిస్తున్నారు. వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో (1440ఐ3168 పిక్సెల్స్ రిజొల్యూషన్) 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుందని భావిస్తున్నారు. రేర్ డ్యుయల్ కెమెరా సెటప్ ఉండవచ్చునని తెలుస్తున్నది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. బ్లాక్, గ్రీన్ కలర్ ఆప్షన్లలో ఫోన్ లభిస్తుంది. ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఆక్సిజన్ ఓఎస్ ఔటాఫ్ బాక్స్ వర్షన్ పై పని చేస్తుందీ వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్. 8జీబీ ర్యామ్ తో వస్తున్న ఈ ఫోన్ లో అదనంగా మరో 8 జీబీ ర్యామ్ వర్చువల్‌గా పెంచుకోవచ్చు. ఇన్ బిల్ట్ స్టోరేజీ 256 జీబీగా ఉంటుంది.. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 5జీ, 4జీ, 3జీ, 2జీ, వై-ఫై, బ్లూటూత్ 5.2, జీపీఎస్, ఎఫ్ఎం రేడియో, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.




# యంగ్ చాప్ నందమూరి తారక రామారావు స్పెషల్ పోస్టర్ విడుదల

## పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్

లెజెండరీ నటుడు ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు నటుడిగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌ని దీపావళి కానుకగా విడుదల చేసిన విషయం తెలిసిందే. యంగ్ చాప్ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు కావడంతో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి స్పెషల్ పోస్టర్ తో పాటు స్పెషల్ మెసేజ్ ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లోస్టైలిష్ లుక్‌లో ఎన్టీయార్ ఆకట్టుకుంటు న్నాడు. అందరికీ నమస్కారం, 'అడవి రాముడు' సినిమాలో విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారి పాత్ర.. అడవికి తిరిగి రాక సందర్భంగా.. 'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు.. విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.' గారి ముని మనవడు 'నందమూరి తారక రామారావు'ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ.. ఇటీవల విడుదల చేసిన 'షో రీల్'కు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'తెలుగు' సినిమా ప్రేక్షకులు మరియూ 'నందమూరి' వంశ వీరాభిమానులు, ఇతర 'తెలుగు' కథానాయకుల అభిమానులందరూ 'బ్రహ్మరథం' పట్టారు. అంతేకాకుండా.. 'నందమూరి' కుటుంబానికి సంబంధించిన 'ప్రతి ఒక్కరూ' వ్యక్తిగతంగానూ.. మరియూ శ్రీమతి 'నారా భువనేశ్వరి' గారు, 'కళ్యాణ్ రామ్' గారు, 'నందమూరి తారక రామారావు' గార్లు.. సోషల్ మీడియా ద్వారా.. ఇంకా అనేకమంది సినీ, రాజకీయ, వ్యాపార మరియూ ఇతర రంగాల ప్రముఖులెందరో.. మా 'నందమూరి తారకరామారావు' (ఎన్.టి.ఆర్.)ని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మా కథానాయకుడైన 'నందమూరి తారక రామారావు'కి ఇంతటి అత్యద్భుతమైన స్పందన మరియూ ప్రశంసలు అందుతున్న సందర్భంలో.. మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' సంస్థ.. ఆనందంతో ఉప్పొంగిపోతూ.. వారందరికీ మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసు కుంటోంది. 'భువి' నుంచి వీరందరి ఆశీస్సులతో పాటు.. 'దివి' నుంచీ విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారు, 'నందమూరి హరికృష్ణ'గారు, 'నందమూరి జానకిరామ్'గార్ల ఆశీస్సులు.. మా కథానాయకునికి, మా సంస్థకి ఎప్పటికీ లభిస్తూనే ఉంటాయి.




# మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు

ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వహాకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హెూస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# కోర్టు మెట్లు ఎక్కిన మరో సెలబ్రిటీ కపుల్స్

ఈ మధ్య కాలంలో సెలబ్రిటీ కపుల్స్ డైవర్స్ సినీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒక సౌత్ ఇండియాలోని చిన్న ఇండస్ట్రీ నుండి వచ్చి పాన్ ఇండియా వైడ్‌గా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఓ హీరో ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. విడాకుల విషయం కాకున్నా ఆ సెలబ్రిటీ కపుల్ కోర్టుకి వెళ్లి వింతండవాదం చేశారు. ఆ స్టార్ హీరోతో పాటు ఆమె కూడా మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్. ఇంతకీ ఆ సెలబ్రిటీ కపుల్ ఎవరు.. వారి మధ్య ఏమైందంటే.. 'కెజిఎఫ్' సినిమాతో దేశ వ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కన్నడ స్టార్ హీరో 'యశ్'. అతని భార్య రాధికా పండిట్ కూడా హీరోయిన్ గా మంచి పేరు సంపాదించుకుంది. అయితే వీరిద్దరూ తాజాగా కోర్టు మెట్లెక్కారు. కానీ.. అది విడాకుల విషయమో, మరో గొడవో కాదు జస్ట్ యాడ్ కోసం. యశ్ లాయర్ ఒక ప్రముఖ ఆయిల్ కంపెనీ కోసం ఒక ప్రకటన చేశారు. ఇందులో యశ్ వైఫ్ రాధికా పండిట్ మోసపోయిన కస్టమర్ పాత్రలో నటించింది. కాగా కంపెనీ యొక్క నిజమైన వంట నూనెను నిరూపించడానికి యశ్ వాదించాడు. ఈ రియల్ లైఫ్ కపుల్ రీల్ లైఫ్ లో కూడా కలిసి నటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయిపోతున్నారు. మరోవైపు యశ్.. తదుపరి చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవి, కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో ఒకరు హీరోయిన్‌గా నటించే ఛాన్సెస్ ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ నిమిత్తం భారీ సెట్లు వేశారు. అది కూడా ఫారెస్ట్ భూమిలో. ఇదే ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. యష్ నటిస్తున్న ఈ 'టాక్సిక్' మూవీ చిత్రం కొన్ని రోజుల క్రితం బెంగళూరులోని %ఎమీ% ల్యాండ్స్‌లో ప్రారంభమైంది. ఇక్కడ భారీ సెట్‌ను వేశారు మేకర్స్. అయితే ఈ సినిమా షూటింగ్ కోసం ఆ భూమిలో చెట్లన్నీ నరికేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వాధికారులు అక్కడ దిగారు.



# బిగ్‌బాస్ హౌస్ నుంచి బయటకొచ్చిన గంగవ్వ..?

## ఆరోగ్య కారణాలతో సెల్ఫ్ నామినేషన్

బుల్లితెర ప్రేక్షకుల ఫేవరేట్ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 రసవత్తరంగా సాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తొమ్మిది వారాలు కంప్లీట్ చేసుకున్న ఈ షో పదో వారంలోకి ఎంటర్ అయ్యింది. ఇక ఈ వారం నామినేషన్స్ కూడా రసవత్తరంగా సాగుతున్నాయి. ఇక ఈ వారం ఏడుగురు నామినేషన్ కంటెస్టెంట్స్ ఉన్నారు. నిఖిల్, పృథ్వీ, యష్మీ, ప్రేరణ, విష్ణుప్రియ, హరితేజ, గౌతమ్ నామినేషన్స్‌లో ఉన్నారు. అయితే ఈ వారం హౌజ్ నుంచి వెళ్లేవారిలో గంగవ్వ కూడా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. గత సీజన్‌లో మెయిన్ కంటెస్టెంట్ గా అడుగు పెట్టిన గంగవ్వ హౌస్ వాతావరణానికి అలవాటుపడ లేకపోయింది. దీంతో మధ్యలోనే హౌజ్ నుంచి బయటకు వచ్చింది. అయితే మళ్లీ ఈ సీజన్‌లో వెల్డ్ కార్డు ద్వారా ఎంట్రీ ఇచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇక వచ్చి రాగానే ఫిజికల్ టాస్కులో గెలిచి కంటెస్టెంట్‌లతో పాటు ప్రేక్షకులకు షాక్ ఇచ్చింది గంగవ్వ. అయితే గంగవ్వ వయసు దృష్ట్యా ఫిజికల్ టాస్కులు ,గేమ్స్ లో పార్టిసిపేట్ చేయడంపై దూరం పెట్టాడు బిగ్ బాస్. ఇదిలావుంటే హౌజ్‌లో ఉంటున్న గంగవ్వకు మళ్లీ అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తుంది. ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు తనను ఇబ్బంది పెడుతున్నయంటూ గత శనివారం ఎపిసోడ్‌లో నాగార్జునతో తన బాధ చెప్పుకుంది. ప్రస్తుతం గంగవ్వ పరిస్థితి చూస్తుంటే.. సెల్ఫ్ ఎలిమినేషన్ ద్వారా మళ్లీ హౌస్ నుంచి బయటకు పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ వారం నామినేషన్ అయిన వారిలో ఎక్కువ ఓటింగ్‌తో గౌతమ్ మొదటి స్థానంలో ఉండగా.. నిఖిల్ రెండో స్థానంలో ఉన్నాడు. మరోవైపు యాంకర్ విష్ణు ప్రియ, హరితేజ చివరి రెండుస్థానలతో డేంజర్ జోన్‌లో ఉన్నారు.



# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట


అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. అతడిపై నంద్యాలలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఏపీ అసెంబ్లీ ఎలక్షన్స్(2024) సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గత నెల 25న విచరాణకు రాగా.. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అంతేగాకుండా ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో నేడు ఈ కేసు విచారణకు రాగా.. అతడిపై ఉన్న కేసును కొట్టివేసింది. అసలు ఏం జరిగిందంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.



# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి

రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com